



19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

శనివారం 6 డిసెంబర్ 2025 పేజీలు 8


# చివరి రోజు పోటాపోటీగా నామినేషన్ల దాఖలు

- ఆలయాల్లో ప్రత్యేక పూజల అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు నివాళులు
- ఆర్కపల్లి, కొత్తబ్రాహ్మణపల్లిలో మద్దతుదారులు, గ్రామస్థులతో కలిసి సర్పంచ్ అభ్యర్థుల ర్యాలీలు


నల్లవారిపల్లిలో బాబా సాహెబ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ అభ్యర్థి


కొత్తబ్రాహ్మణపల్లిలో నామినేషన్ దాఖలు చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి మర్రెడ్డి

**మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 05):** తెలంగాణ సాధారణ ఎన్నికల్లో భాగంగా మాడ్గుల మండలంలో శుక్రవారం నామినేషన్ల పర్వం ముగిసింది. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఆర్కపల్లి గ్రామపంచాయతి కాంగ్రెస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థినీగా కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి తమ మద్ధతుదారులు, గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి స్థానిక కాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ కూడలిలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి భారీ ర్యాలీగా గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా గ్రామపంచాయతి

మిగతా 2లో

## పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్...



**పరిగి,(డిసెంబర్ 5):** గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. శుక్రవారం పరిగి మండలంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ నామినేషన్ల కు సంబంధించి రంగంపల్లి క్లస్టర్ ను పరిశీలించారు. రంగంపల్లి క్లస్టర్ లో రంగంపల్లి, సాలెపూలబాట తండా, సొండెపూర్ తండాల గ్రామపంచాతీలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....గ్రామ ప్రంచాయతీల ఎన్నికలు సజావుగా నిర్వహించే క్రమంలో నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. అవసరానికి అనుగుణంగా సిబ్బందిని పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్లు దాఖలు చేసే క్రమంలో కావలసిన ధృవ పత్రలను సమర్పించడం లాంటి విషయాలను అభ్యర్థులకు తెలియజేయాలని ఆయన తెలిపారు. నామినేషన్ల ఫారాలను స్పష్టంగా చూసి వాటిల్లో ఏవైనా తప్పులు వుంటే సరిచేసుకునే విధంగా అభ్యర్థులకు సహకరించాలని కలెక్టర్ సూచించారు.

## ఆగిన నర్సంపల్లి పంచాయతీ ఎన్నికలు

**మాడ్గుల, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 05):** రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలంలోని నర్సంపల్లి గ్రామపంచాయతి లో సాధారణ ఎన్నికలు ఆపాలంటూ శుక్రవారం తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. నర్సంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని

మిగతా 2లో



## ఎన్నికల విధులకు గౌర్హాజరైతే చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04) :** ఎన్నికల విధులకు ఎవరైనా గౌర్హాజరైతే చర్యలు తప్పవనిజిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి హెచ్చరించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా ఎన్నికల

మిగతా 2లో


ర్యాడమైజేషన్ ప్రక్రియలో జనరల్ అబ్జర్వర్, జిల్లా కలెక్టర్

## దివ్యాంగుల విజయాలు స్ఫూర్తిదాయకం

### జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి

2 లో



## గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

- నిధులు నేను సమకూరుస్తా అభివృద్ధి చేసి చూపండి..
- సర్పంచు, ఉప సర్పంచ్లకు దిశా నిర్దేశ చేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

2 లో



సూర్య
www.suryaa.com

శనివారం
06 డిసెంబర్ 2025

# చివరి రోజు పోటాపోటీగా నామినేషన్ల దాఖలు



ఆర్కపల్లిలో గ్రామస్థులతో ర్యాలీలో సర్పంచ్ అభ్యర్థినీ భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి

**మొదటిపేజీ తరువాయి...**

కార్యాలయానికి చేరుకొని నామినేషన్ దాఖలు చేశారు. అదే విధంగా మండల పరిధిలోని కొత్తబ్రాహ్మణపల్లిలో కాంగ్రెస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థి దుగ్గింపూడి మల్రెడ్డి, వార్డు సభ్యులుగా పోటీలో ఉంటున్న అభ్యర్థులు తన మద్ధతుదారులైన మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు మంగమ్మనాగయ్య, జోజమ్మబాల్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు, గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి స్థానిక రైతువేదికలో అధికారులకు నామినేషన్ దాఖలు చేశారు. అదే విధంగా నర్సాయపల్లి గ్రామపంచాయతి సర్పంచ్ కాంగ్రెస్ మద్ధతు అభ్యర్థినీ కొత్త జ్యోతిపాండుగౌడ్, గుడితాండ గ్రామపంచాయతిలో కాంగ్రెస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థి కాట్రావత్ సురేష్‌నాయక్, నాగిల్ల గ్రామపంచాయతిలో బిఆర్ఎస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థినీ పాలకూర్ల సంతోషరాజుగౌడ్, నల్లవారిపల్లి గ్రామపంచాయతిలో కాంగ్రెస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థి మారుపాకుల వెంకటయ్య గౌడ్, చంద్రాయన్‌పల్లి గ్రామపంచాయతిలో బిఆర్ఎస్ మండలాధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి సతీమణి ఏమిరెడ్డి శారదమ్మ, ఇర్విన్‌లో కాంగ్రెస్ మద్ధతు అభ్యర్థి బావండ్లపల్లి కోటయ్య, మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ప్రధాన రాజకీయపార్టీల మద్ధతు అభ్యర్థులు సర్పంచ్, వార్డుసభ్యుల స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు.



నాగిల్లలో నామినేషన్ దాఖలు చేస్తున్న సర్పంచ్ అభ్యర్థినీ సంతోషరాజుగౌడ్

## ఎన్నికల విధులకు గౌర్హాజరైతే చర్యలు తప్పవు

**మొదటిపేజీ తరువాయి...**

అధికారి సి. నారాయణరెడ్డి సమక్షంలో శుక్రవారం నిర్వహించారు. జిల్లాలో నిర్వహించే గ్రామ పంచాయతీ ఎన్నికలకు మండలాల వారీగా ఎన్నికల విధులు నిర్వర్తించే 4,458 ప్రిసైడింగ్ అధికారులను ఇతర అధికారులతో కూడిన బృందాలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ప్రిసైడింగ్ అధికారులకు మాస్టర్ ట్రైన్స్‌చే పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగుతులు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రెండో విడత మండలాల్లో పోలింగ్ సిబ్బందికి డిసెంబర్ 9న వారికి కేటాయించిన మండల కేంద్రాల్లో రెండో శిక్షణ తరుగతులు నిర్వహించడం జరుగుతుందని, ఎవరైనా ఎన్నికల విధులకు గౌర్హాజరు అయితే ఎన్నికల నిబంధనలను అనుసరించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుందని హెచ్చరించారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, డీపీవో సురేష్‌మోహన్ సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల విజయాలు స్ఫూర్తిదాయకం



**జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి**

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04) :** ఆత్మవిశ్వాసంలో ఎవరికీ తీసిపోమంటూ దివ్యాంగులు సాధిస్తున్న విజయాలు స్ఫూర్తిదాయకమని జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి కొనియాడారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన దివ్యాంగులకు సర్టిఫికెట్లు పంపిణీ చేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దివ్యాంగులు అద్భుతమైన శక్తికి, అసమానమైన దృఢత్వానికి, సృజనాత్మకు నిదర్శనంగా నిలుస్తున్నారని తెలిపారు. భౌతిక అడ్డంకులను ధైర్యంగా అధిగమిసూ ధృడ సంకల్పానికి ప్రతీకగా కనిపిస్తున్నారని తెలిపారు. కళలు, క్రీడలు, సైన్స్, సాంకేతికతతో సహా జీవితంలో ప్రతి రంగంలో వారు సాధిస్తున్న అద్భుత విజయాలు అందరికి స్ఫూర్తినిస్తున్నాయని తెలిపారు. సమాజంలో దివ్యాంగులు తమ ప్రతిభను వెలుగులోకి తీసుకురావడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. జిల్లా దివ్యాంగులకు సానుకూల మద్దతుతో, సామాజిక పురోగతిని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతుందని ఆయనతెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడి శ్రీలత, మెప్మా పీడి వెంకటనారాయణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పద్మావతి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి రామేశ్వరి, హౌజింగ్‌శాఖ పీడి డీసీ నాయక్, డీఆర్‌డీఏ అదనపు పీడి జోజప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఆగిన నర్సంపల్లి పంచాయతీ ఎన్నికలు

**మొదటిపేజీ తరువాయి...**

చౌటకుంటతాండకు చెందిన మాజీ సర్పంచ్ నేనావత్ హన్మానాయక్ భార్య నేనావత్ సోనీ గత నెలరోజుల క్రితం తన ఓటు వేరే గ్రామంలోకి మారిందని, వెంటనే సరిచేయాలని కోరుతూ మాడ్గుల మండల తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయగా అధికారులు ఆమె ఓటును నర్సంపల్లి జి.పికి మార్చినట్టు తెలిపారని, అయితే స్థానికంగా జరుగుతున్న ఎన్నికలలో నర్సంపల్లి గ్రామపంచాయితీ ఎస్టీ మహిళకు రిజర్వ్ కావడంతో ఈ ఎన్నికల్లో సోని సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధమై నామినేషన్ వేసేందుకు ఉపక్రమించగా తీరా ఓటరు జాబితాలో తన ఓటు లేకపోవడతో హైకోర్టును ఆశ్రయించడ ంతో ఓటరు జాబితాను పరిశీలించిన హైకో ర్టు జాబితాలో సోనీ ఓటు లేకపోవడంతో తక్షణమే నర్సంపల్లి జి.పికి ఎన్నికలు నిలిపివేయాలని ఎన్నికల కమిషన్ ను ఆదేశించడంతో నర్సంపల్లి ఎన్నికలు ఆగిపోయినట్లు సమాచారం. కాగా ఈ విషయమై మండల సహాయ ఎన్నికల అధికారిణి, ఎంపిడిఓ ఎలాంటి ప్రకటన వెలువరించకపోవడం గమనార్హం.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

- **నిధులు నేను సమకూరుస్తా అభివృద్ధి చేసి చూపండి**
- **సర్పంచు, ఉప సర్పంచ్లకు దిశా నిర్దేశ చేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్(డిసెంబర్ 05):** నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులు ఉప సర్పంచ్ లకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన సర్పంచులకు, ఉప సర్పంచ్లకు ఆయన దిశా నిర్దేశం చేశారు. నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన సర్పంచులకు ఉప సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువా పూలమాలలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తాండూరు నియోజక వర్గంలోనే అతిపెద్ద గ్రామపంచాయతీ కరణ్ కోట్ గ్రామం ఏకగ్రీవం కావడం చరిత్ర అని అన్నారు. గ్రామాల అభివృద్ధికి కావలసిన ప్రణాళికలను సిద్ధం చేయండి ఎన్ని నిధులైన కేటాయించడానికి నేను సిద్ధంగా ఉన్నాను అని తెలిపారు. వికారాబాద్ జిల్లాకు చెందిన మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉండడం మనకు గర్వకారణం మన నియోజకవర్గానికి అధిక నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రజలు మీపై నమ్మకం పెట్టి మిమ్మల్ని ఏకగ్రీవం చేయడం ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వ పాలన ప్రజలకు ఎలాంటి అభివృద్ధి పనులైన నిధులు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. త్వరలో జరగబోయే సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని గెలిపించక రావాలని కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు గత ప్రభుత్వం ఏం చేసింది మన ప్రభుత్వం ఏం చేస్తుంది ఏం చేయబోతుంది అనే విషయాలను ప్రజలకు స్పష్టంగా తెలియపరచాలని దిశ నిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వాన్ని చూయిద్దాం.. కల్లబొల్లి మాటలు చెప్పే వారి మాటలు వినకండి కాంగ్రెస్ సర్పంచులను గెలిపించండి మీకు నేను ఉన్నాను గ్రామాల అభివృద్ధి చేసి చూపిస్తా గతం ఒక లెక్క..... మన శ్రీరాముల పాలన... కార్యకర్తలారా, నాయకులారా గ్రామాలకు వెళ్ళండి కాంగ్రెస్ పార్టీ చేసే చేయబోయే పనులను వివరించండి .. ప్రజల దీవెనలు మనకే ఉన్నాయి మన సర్పంచులనే గెలిపిస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జాదవ్ ధారాసింగ్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి, నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు, కాంగ్రెస్ గ్రామాల నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

కరణ్ కోట్ పోలీస్ ఆధ్వర్యంలో సైబర్ అవగాహన కార్యక్రమం 'ఫ్రాడ్ కా ఫుల్‌స్టాప్'పై

# విద్యార్థులకు ప్రత్యేక అవగాహన



- సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న పరిస్థితుల్లో ప్రజలు, మోసాలను ప్రజలు గుర్తించడము చాలా ముఖ్యం
- రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి

**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 5 ):–** కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జినుగుర్తి ఎక్స్ రోడ్ సమీపంలో మైనార్టీ బాలురుల రెసిడెన్షియల్ హైస్కూల్లో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ అనే కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపల్ ఆహ్వానం మేరకు కరణ్ కోట్ ఎస్సై వినోద్ జాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ముఖ్య అతిథులుగా తాండూర్ రూరల్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యా ర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...సోషల్ మీడియాలో వాట్సాప్‌లలో సైబర్ నేరగాళ్లు లింకులను పంపిస్తే ఓపెన్ చేయకుండా ఉండేవిధంగా మీ యొక్క తల్లిదండ్రులకు తెలియపరచాలని విద్యార్థులకు సూచించారు విద్యార్థులు సోషల్ మీడియా ఇంస్టాగ్రామ్ లకు బానిసలు కాకుండా చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు.

పెరుగుతున్న సాంకేతికత ను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతు న్నారని విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలన్నారు. మాదక ద్రవ్యాలకు దూర ంగా ఉండాల న్నారు. వ్యసనాలకు బానిసలు కాకుండా తల్లి దండ్రుల కు గురువులకు సమాజానికి మంచి పేరు తీసురా వాలని సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరో హించాలని విద్యా ర్థులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో మైనార్టీ రెసిడెన్షియల్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## పూడూర్‌లో చివరి రోజు భారీగా నామినేషన్లు..



పూడూర్ మేజర్ న్యూస్, (డిసెంబర్ 5): గ్రామ ప్రజలకు సేవ చేస్తూ,గ్రామాన్ని అభివృద్ధి చేసే అవకాశాన్ని కల్పించాలని పలువురు సర్పంచ్ అభ్యర్థులు కోరారు. శుక్రవారం మండల పరిధిలోని ఎన్కెపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా దయాకర్, తిరుమలాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా అనూష మేఘూరాజు, దేవనోని గూడా సర్పంచ్ అభ్యర్థిగా నిరోషా అశోక్, మం చన్పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా రాఘవేందర్, నిజాంపేట్ మేడిపల్లి సర్పంచ్ అభ్యర్థులుగా సిహెచ్ నరసింహ,జైపాల్ రెడ్డి,రేగడి మామిడిపల్లి సర్పంచ్ అభ్యర్థిగా అంజిరెడ్డి లు ఆయా సెంటర్లలో నామినేషన్లు వేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

## 10,వార్డు సభ్యునిగా భారీ మెజార్టీతో గెలిపించండి..



**పూడూర్, మేజర్ న్యూస్, (డిసెంబర్ 5):**
పూడూర్ మండల పరిధిలోని మంచన్పల్లి అనుబంధ గ్రామం మాటుగూడెం పదో వార్డు సభ్యునిగా తమను ఆశీర్వదించి గెలిపించాలని అభ్యర్థి ఉప్పరి వెంకటయ్య కోరారు. శుక్రవారం 10వ వార్డు కాలనీవాసులతో కలిసి ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తమకు అవకాశం ఇచ్చి గెలిపిస్తే ఏ సమస్యలు తలెత్తకుండా అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు ఎప్పటికప్పుడు పారిశుద్ధం, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజాభిప్రాయం మేరకు కాలనీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉంగరం గుర్తుకు ఓటు వేద్దాం
# ఇమ్లాబాయిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం

- ఓంలానాయక్‌తండాను అభివృద్ధి పరుచకుందాం



బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఇమ్లా బాయి



పెద్దేముల్ మండల ఓంలానాయక్‌తండాలో ఇమ్లా బాయికి మద్దతుగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు.

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 05)**:
పెద్దేముల్ మండల ఓంలానాయక్ తండా గ్రామ పంచాయతి బీఆర్ఎస్ పార్టీ నుండి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఇమ్లా బాయిని భారీ మెజార్టీతో గెలపిద్దామని ఓంలానాయక్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల ఓంలానాయక్‌తండాలో సర్పంచ్ అభ్యర్థి ఇమ్లా బాయితో పాటు అన్ని వార్డుల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలపించాలన్నారు. సర్పంచ్ అభ్యర్థి ఇమ్లా బాయితో పాటు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గోని గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింట తిరిగి ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిని గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ది చెందుతుందన్నారు.

భారీ మెజార్టీతో గెలపించాలని సీనియర్ నాయకులు ఓటర్లను కోరాడు. తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి హయంలో పల్లెలు, తండాలు, గ్రామాలు అభివృద్ది చెందాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ది పడుతుందని తెలియచేశారు. బీఆర్ఎస్ పాలనల్లో తప్ప కాంగ్రెస్ పాలనలో ఏలాంటి అభివృద్ది జరుగలేదన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించి సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డుల అభ్యర్థులను భారీ మెజార్గీతో గెలపించాలని కోరారు.

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ది చెందాయన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ది తప్ప ఇంత వరకు ఏలాంటి అభివృద్ది జరుగ లేదన్నారు. వారితో పాటు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE, CUM I PRL.JUDICIAL FIRST MEGISTRATE RANGAREDDY, DISTRICT. AT ; SHADNAGAR**
OS NO 226 OF 2025
BETWEEN;-
...Plaintiff/petitioner
Kasab,Vittal
AND
1. The Tahasildhar, Kothur Tahasildar Office, Rangareddy District.
2. All Concerned
...Defendants/Respondents
Sir/Madam,
Whereas the above named plaintiff have filed the above suit seeking the Declaration as legal heirs of Late Ramji S/o Late Jangeer, who died On 25-05-1968.. Therefore, all concerned are hereby requited to appear before the Hon'ble Court at 10-30 A.M, on 16-12-2025. Either in person or through Counsel duly instructed if you have any objection otherwise the matter will be heard and decided ex-parte in your absence.

All that All Agriculture Land Admeasuring Survey No 4X Admeasuring, Ac. 4-20 Gts. Situated at Penjerlla Villege Shivar, and G.P, Kothur, Mandal,Rangareddy, District. T.S. and Bounded by

**East:** Narsimhareddy lands & Redeyes land
**West:** Raod, Pllebatta.& Darga & Turuka Yousuff land
**North:** Mahabubsab land & other
**South:** Road

(By Order of the Court)
SD/- **J.HARIKISHAN**
Advocate
H, NO, 18-397/9/154/A/1,
SHADNAGAR MUNCIPALITY
SHADNGAR, RANGAREDDY
DISTRICT: 509216, T.S
Cell: 9848681957

# నేడు రాష్ట్ర సైన్స్ ఎగ్జిబిషన్

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 5)ః చేవెళ్ల తెలంగాణ మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో నేడు రాష్ట్ర సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం ఉంటుందని ఎంఈవో పురన్‌దాస్ తెలిపారు. తెలంగాణ మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో ఇగ్‌నైట్-2025 కార్యక్రమం ఉదయం 9గంటలకు ప్రారంభమవుతుందన్నారు. స్టెమ్ ఫర్ వికసిత్-ఆత్మనిర్భర్ భారత్ అనే థీమ్‌తో చేపట్టిన ఈ ప్రదర్శన ద్వారా విద్యార్థుల శాస్త్రీయ ఆలోచన శక్తి, సృజనాత్మకత, పరిశోధనాభి కృషిని రూపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యూకేషన్ తెలంగాణ డా.ఈ.నవీన్ నికోలస్, ప్రత్యేక అతిథిగా జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మోడల్‌స్కూల్ విద్యార్థులు పాల్గొని ఆవిష్కరణలు, శాస్త్రీయ నమూనాలు, ప్రాజెక్టులను ప్రదర్శించనున్నారనిచెప్పారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే గ్రామాలు, తాండాల అభివృద్ధి

▶▶ కొల్కులపల్లిలో కాంగ్రెస్ మద్దతు సర్పంచ్ అభ్యర్థినీ భట్టు అనురాధకిషన్‌రెడ్డి నామినేషన్ దాఖలు ▶▶ గ్రామస్థులు, మద్దతుదారులు, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి గ్రామంలో భారీ ర్యాలీ ▶▶ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి


కాంగ్రెస్ శ్రేణులు, గ్రామస్థులతో కలిసి నామినేషన్ ర్యాలీలో ఎమ్మెల్యే కసిరెడ్డి



కొల్కులపల్లి సర్పంచ్ అభ్యర్థినీగా నామినేషన్ దాఖలు చేస్తున్న భట్టు అనురాధరెడ్డి


6వ వార్డుసభ్యుడిగా నామినేషన్ దాఖలు చేస్తున్న యూత్ కాంగ్రెస్‌నాయకుడు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 05): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే గ్రామాలు, తాండాల అభివృద్ధి జరుగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలతో అన్నివర్గాల ప్రజలు ఆనందమయ జీవనం సాగిస్తున్నారని, సాధారణ ఎన్నికల్లో గ్రామపంచాయతి సర్పంచ్, వార్డుసభ్యులను కాంగ్రెస్ మద్ధతు అభ్యర్థులను గెలిపించడం ద్వారా ప్రభుత్వం ద్వారా అధనపు నిధులు మంజూరై సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామపంచాయతి కాంగ్రెస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థినీ భట్టు అనురాధకిషన్‌రెడ్డి నామినేషన్ దాఖలు శుక్రవారం ఏఎమ్‌సి మాజీ చైర్మన్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో అట్టాహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సర్పంచ్ అభ్యర్థినీ అనురాధరెడ్డి, వార్డుసభ్యుల అభ్యర్థులను అభినందించి గ్రామస్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ స్థానిక రైతువేదిక క్లస్టర్ వరకు ఆనందోత్సాహాల మధ్య సాగింది. ఈ సందర్భంగా ప్రజలనుద్ధేశించి ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలోని మెజార్టీ గ్రామపంచాయతిలలో కాంగ్రెస్ సర్పంచ్‌లు, వార్డుసభ్యులను గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కానుకగా ఇస్తామన్నారు. కొల్కులపల్లి సర్పంచ్‌గా భట్టు అనురాధరెడ్డి, ఎంపిటిసిగా భట్టు కిషన్‌రెడ్డిలు తమ పదవీకాలంలో కోట్ల రూపాయల నిధులతో గ్రామాన్ని అభివృద్ధిపథంలో నడిపించినట్లు పేర్కొన్నారు. తాను శాసనసభ్యుడిగా గెలుపొందిన అనంతరం మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాలు, తాండాలతో పాటు కొల్కులపల్లి గ్రామాభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించినట్లు తెలిపారు. రాబోవు రోజుల్లో మరింత ప్రాధాన్యతనిచ్చి అర్హులైన నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరుచేయడం జరుగుతుందని ఆయన భరోసానిచ్చారు. ప్రజలంతా కొల్కులపల్లి అభివృద్ధిని చూసి, మరింత అభివృద్ధి కొరకు కాంగ్రెస్ మద్ధతు అభ్యర్థినీ భట్టు అనురాధకిషన్‌రెడ్డిని సర్పంచ్‌గా భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులుగా పోటీచేస్తున్న కాంగ్రెస్ మద్ధతు అభ్యర్థులు మొగుతాల దేవేందర్‌గౌడ్, జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్, మొగుతాల చంద్రయ్యగౌడ్, చిలుకరాజు అనూష, రెడ్డమోని అలివేలు, బుర్రి మహేశ్వరీ, పడాల మైసమ్మ, మేరావత్ సంతోష్, పుల్లెమల అలివేలు, పడాల శివాణీ, పోలె యాదయ్య, ఏనుక శ్రీశైలం, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కారింగ ధనయ్యగౌడ్, మొగుతాల పర్వతాలుగౌడ్, మారంగపల్లి సోమయ్యముదిరాజ్, బైయాదయ్య, గుమ్మడవెల్లి జంగయ్య, పడాల కృష్ణయ్య, భట్టు రామకృష్ణారెడ్డి, పల్లె శ్రీను, కారింగ వెంకటేష్, శెవ్వ వెంకటేష్, రెడ్డమోని శ్రీను, ఎర్కలి యాదయ్య, మల్లోజు మధుచారి, పంజుగుల వెంకన్న, పంజుగుల శ్రీధర్, గ్రామస్థులు, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మైసిగండి గ్రామపంచాయతి సమగ్రాభివృద్ధికి శాయశక్తులా కృషిచేస్తా

★ప్రజలంతా ఆశీర్వదించి సర్పంచ్‌గా గెలిపించాలి

కాంగ్రెస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థినీ ప్రేమ జవహర్‌లాల్‌నాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 05):ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతి కాంగ్రెస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థినీ ప్రేమ జవహర్‌లాల్‌నాయక్ అన్నారు. ప్రజలంతా తనను సర్పంచ్‌గా ఆధరించి ఆశీర్వదిస్తే మైసిగండి గ్రామపంచాయతి సమగ్రాభివృద్ధికి శాయశక్తులా కృషిచేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈఅ మేరకు శుక్రవారం ప్రేమ జవహర్‌లాల్‌నాయక్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో అధిక నిధులు సాధించి మైసిగండి గ్రామాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతానని తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ద్వారా ఇండ్లులేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేయించడం జరిగిందని, నిరుపేదలకు వరంగా కాంగ్రెస్ ప్రభుత్వ గృహజ్యోతి పథకం మారినట్లు ఆమె వివరించారు. సర్పంచ్‌గా తనను గెలిపిస్తే ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మైసిగండి గ్రామపంచాయతిని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని కాంగ్రెస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థినీ ప్రేమ జవహర్‌లాల్‌నాయక్ తెలిపారు.

# విద్యార్థులు చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలి

**– చేవెళ్ల షీ టీం ఇంచార్జీ శ్యామ్‌సుందర్**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 5)ః విద్యార్థులు చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని చేవెళ్ల షీ టీం ఇంచార్జీ శ్యామ్‌సుందర్ అన్నారు. చేవెళ్లలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం చేవెళ్ల షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... అమ్మాయిలు తమ వ్యక్తిగత వివరాలను ఎక్కడ షేర్ చేయకూడదని చెప్పారు. సైబర్ నేరాలకు 100, 112, బాల్యవివాహాలకు 1930, చిన్నపిల్లల కోసం చైల్డ్‌లైన్ హెల్ప్‌లైన్ నెం.1098, ఈవ్‌టీజింగ్‌కు 8712663061కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, ఆన్‌లైన్ గేమ్స్ పట్ల జాగ్రత్త వహించాలన్నారు. విద్యార్థులు చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని తెలిపారు. అమ్మాయిలు వాట్సాఫ్, ఫేస్‌బుక్,ఇంస్టాగ్రామ్‌తో జాగ్రత్తగా ఉండాలని, ఒంటరి పోటోలు ఆఫ్‌లోడ్ చేయొద్దని సూచించారు. చిన్నపిల్లలను పనిలో పెట్టుకుంటే, బాల్యవివాహాలు జరిపితే సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈసమావేశంలో షీ టీం సిబ్బంది మల్లేష్, జ్యోతి, రేష్మా, వైద్యనాథ్, స్కూల్ ఇంచార్జీ హెచ్‌ఎం పద్మరాగవల్లి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.




# ముగిసిన నామినేషన్ ప్రక్రియ

▶▶ హోరాహోరిగా నామినేషన్లు ▶▶ పోటెత్తిన అభ్యర్థులు

▶▶ కార్యకర్తలతో సందడిగా నామినేషన్ కేంద్రాలు


మంచాల నామినేషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో బాలశంకర్,


ఆరుట్ల నామినేషన్ కేంద్రం వద్ద పోటెత్తిన అభ్యర్థులు

మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05) : గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి మూడవ విడతలో మండలంలో ఈ నెల 17న జరగనున్న ఎన్నికలకు సంబంధించి గత మూడు రోజులుగా జరిగిన నామినేషన్ ప్రక్రియ శుక్రవారం ముగిసింది. చివరి రోజు నామినేషన్ కేంద్రాల వద్ద రద్దీ పెరిగింది. నాయకుల ర్యాలీలు, అనుచరుల కేకలు, చివరి నిమిషపు పత్రాల పరుగులతో మండలంలో రాజకీయం చలికాలంలోనూ వేడి ఎక్కుతుంది. అయితే నామినేషన్ ప్రక్రియ చివరి రోజు కావడంతో భారీగా నామినేషన్లు దాఖలు అయ్యాయని అధికారులు తెలిపారు. నోముల గ్రామపంచాయతీ కాంగ్రెస్‌పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మోకిల్ల విజయలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా బత్తుల శృతి కరుణాకర్ రెడ్డి, లింగంపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అమ్మనబోలు సంజీవ రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బత్తుల కిషన్ రెడ్డి, ఆరుట్ల గ్రామపంచాయతీ బీఆర్‌ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మానిపాటి శోభా కుమార్, చిత్తాపూర్ గ్రామపంచాయతీ బీఆర్‌ఎస్ పార్టీ బలపరిచిన సీపీఎం సర్పంచ్ అభ్యర్థి రావుల లక్ష్మి జంగయ్య, అంబోత్ తండా గ్రామపంచాయతీ బీఆర్‌ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అంబోత్ రాణి శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు. మండలంలోని 9 క్లస్టర్ల కేంద్రాలలో అధికారులు రాత్రి 9 గంటల వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగించారు.

# బ్యాట్ గుర్తుకు ఓటు వేద్దాం...

## పడగల్ల బుజ్జమ్మను గెలపిద్దాం...

● తాండూరు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి


తాండూరు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్‌ఎస్‌జితేందర్‌రెడ్డి


పెద్దేముల్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 05)ః**
పెద్దేముల్ కాంగ్రెస్ పార్టీ నుండి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పడగల్ల బుజ్జమ్మ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించాలని తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఎస్.జితేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలో ప్రచారంలో పాల్గోన్నారు. 1వ వార్డు పడగల్ల జ్యోతి, 2వ వార్డు పింజరి ఎగ్బాల్‌లను భారీ మెజార్గీతో గెలపించాలని కోరారు. పెద్దేముల్ మండల కేంద్రంలోని పలు వార్డులల్లో నాయకులు, కార్యకర్తలతో కలసి ఆయన పర్యటించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలపిస్తే గ్రామాలు అన్ని విధాల అభివృద్ధి చెందుతాయన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించి పడగల్ల బుజ్జమ్మను మండలంలోనే భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు మంజురు చేయడంతో పాటు గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో పేదలకు అన్ని విధాల పథకాలు అందచేయడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి పడగల్ల బుజ్జమ్మ నాయకులు కోహీర్ రవి శంకర్, విద్యా సాగర్, ఎల్లారెడ్డి, ప్రవీన్‌కుమార్, శోభరాని, ఎర్ర బాలప్ప, రాము నాయక్,రియాజ్, దాసరి నర్సిములు, చందు, సాయిలు, మీనాజ్, ముజీప్,నహీంతో వార్డు సభ్యులు పడగల్ల జ్యోతి, పింజరి ఎగ్బాల్, పాటు తదితరులు పాల్గోన్నారు.

# రెగోండిలో సాకమోల్ల శివను

# భారీ మెజార్టీతో గెలపిద్దాం...

రెగోండి మాజీ సర్పంచ్ హైదర్



పెద్దేముల్ మండల రెగోండి గ్రామంలో ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 05)ః**
పెద్దేముల్ మండల రెగోండి గ్రామ పంచాయతి బీఆర్ఎస్ పార్టీ నుండి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సాకమోల్ల శివను భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని రెగోండి మాజీ సర్పంచ్ హైదర్ అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల రెగోండి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి సాకమోల్ల శివతో పాటు 7వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి అఫ్రోజ్ హైదర్, మాజీ సర్పంచ్ హైదర్‌తో పాటు పలువురు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింట తిరిగి ఓటు వేయాలని కోరారు.భారీ మెజార్టీతో గెలపించాలని పెద్దేముల్ మండల రెగోండి మాజీ సర్పంచ్ హైదర్ ఓటర్లను కోరాడు. మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి హయంలో పల్లెలు, గ్రామాలు అభివృద్ది చెందాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ది పడుతుందని తెలియచేశారు. బీఆర్ఎస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించి సాకమోల్ల శివతో పాటు అన్ని వార్డుల అభ్యర్థులను భారీ మెజార్గీతో గెలపించాలని కోరారు. 7వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి అఫ్రోజ్ హైదర్‌లను మండలంలోనే భారీ మెజార్టీతో గెలపించాలన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప ఇంత వరకు ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పల్లెలు అన్ని విధాల అభివృద్ధి చెందాయన్నారు. వారితో పాటు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.



# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

● పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



**దోమ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05)ః** స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరిగి నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థుల నామినేషన్ల దాఖలులో పాల్గొన్నారు. దోమ మండలం ఊటుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి బారాది శ్రీనివాస్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పాల్గొన్నారు. కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో దోమ మండల మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి,గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్దె మర్రిలో ప్రపంచ నేల దినోత్సవం



**శామీర్ పేట,మేజర్ న్యూస్(డిసెంబర్05)**
మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మండలం ఉద్దె మర్రి గ్రామంలో వ్యవసాయ అధికారి రవి ఆధ్వర్యంలో ప్రపంచ నేల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం( వికారాబాద్) శాస్త్రవేత్త మధుశేఖర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా నేల స్వభావము సూక్ష్మజీవాలు పోషకాలు, నేల సంరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, అదేవిధంగా వరి సీజన్ లో వివిధ పంటల కు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముఖ్యంగా వరి లో రకాల ఎంపిక, పురుగు వ్యాధులు, జింక్ లోపం మరియు నివారణ చర్యలపై శాస్త్రవేత్త మధు శేఖర్ రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రైతులు ఆంజనేయులు, మల్లారెడ్డి, ఎస్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

## పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05):**
లిబీఆర్ఎస్ సీనియర్ నాయకులు వలందాస్ మురళి గౌడ్ మూడు చింతలపల్లి మండలం కేశవరం గ్రామంలోని సూపర్ సంగీత్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఆధ్యాంతం భక్తిశ్రద్ధలతో సాగింది. ఈ అయ్యప్ప స్వామి మహాపడి పూజలో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ పూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున స్వాములు, చుట్టుపక్కల గ్రామాల వారు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# అభివృద్ధి చేస్తా అవకాశం ఇవ్వండి



కందుకూరు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 05): గ్రామ అభివృద్ధికి పాటుపడుతానని గ్రామ సర్పంచ్ అవకాశం కల్పించాలని అభ్యర్థి కంబాలపల్లి గిరిజ విష్ణువర్ధన్‌రెడ్డి కోరారు. మండలంలోని సరస్వతిగూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివగల్ల యాదయ్య, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అందుగుల గ్రామాభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

- గత పాలకుల ఉదాసీనతతో అందుగుల వాగుపై వంతెన నిర్మాణానికి నోచుకోలేదు
- కాంగ్రెస్ అభ్యర్థి పోతులపల్లి శ్రీనివాస్‌ను సర్పంచ్‌గా గెలిపిస్తే ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో ప్రభుత్వం ద్వారా వంతెన నిర్మాణం, అందుగుల సమగ్రాభివృద్ధి చెందుతుంది
- కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి శ్రీనివాస్ నామినేషన్ దాఖలులో యూత్ కాంగ్రెస్ రాష్ట్రనేత కొప్పుల శేఖర్‌గౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 05): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం దశాబ్ద కాలంగా అధికారంలో ఉన్న ప్రభుత్వం అందుగుల గ్రామాభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని, ప్రస్తుతం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం మారుమూల గ్రామాలు, తాండాల సమగ్రాభివృద్ధికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నట్లు యువజన కాంగ్రెస్ రాష్ట్ర నేత కొప్పుల శేఖర్‌గౌడ్ అన్నారు. అందుగుల నుండి మాడ్గుల మండలం గిరికొత్తపల్లి, ఇర్విన్ మీదుగా ఆమనగల్లు మండలానికి, అదేవిధంగా చారగొండ మండలం సిరుసనగండ్ల డబుల్‌రోడ్డుకు రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు, ప్రజలు అందుగుల సమీపంలోని వాగుపై, అందుగుల నుండి నల్లగొండ జిల్లా ఇదంపల్లికి వెళ్ళడానికి సైతం వంతెనలు లేక వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తున్నదని ఆయన పేర్కొన్నారు. తమ వాగులపై వంతెనల నిర్మాణం చేపట్టాలని యేండ్ల కాలంగా గ్రామస్థులు, యువకులు పలుమార్లు గత పాలకులకు విన్నపించినా ఎవరు పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ హాయంలో అందుగుల వాగులపై వంతెనల నిర్మాణానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషిచేస్తామని శేఖర్‌గౌడ్ వివరించారు. ఈ మేరకు అందుగుల గ్రామపంచాయతి సర్పంచ్ కాంగ్రెస్ మద్దతు అభ్యర్థిగా పోతులపల్లి శ్రీనివాస్‌ను సీనియర్ కాంగ్రెస్ నాయకులు బైకని వెంకటయ్యయాదవ్ బలపర్చగా కొప్పుల శేఖర్‌గౌడ్ దగ్గరుండి నామినేషన్ దాఖలు చేయించారు. అనంతరం యువజన కాంగ్రెస్ అందుగుల గ్రామాధ్యక్షులు పందుల వెంకట్‌గౌడ్‌తో కలిసి ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ విద్యావంతుడైన శ్రీనివాస్‌కు అందుగుల గ్రామస్థుల ప్రధాన సమస్యలపై పరిపూర్ణ అవగాహన ఉందని, ఆయనను సర్పంచ్‌గా గెలిపిస్తే మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి సహకారంతో సమస్యలను ఎమ్మెల్యే కసిరెడ్డికి నివేదించి వాటి పరిష్కారానికి శాయశక్తులా కృషిచేస్తాడని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 17న జరుగనున్న పోలింగ్‌లో ప్రజలంతా పోతులపల్లి శ్రీనివాస్‌ను అందుగుల సర్పంచ్‌గా భారీ మెజార్టీతో గెలిపించాలని శేఖర్‌గౌడ్ కోరారు.

# ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తా

★ లోయపల్లి గ్రామ బీఆర్‌ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అంగోత్ రఘురాం



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05): గ్రామ ప్రజలు దీవించి, ఆశీర్వదించి తనను సర్పంచ్‌గా గెలిపిస్తే నిరంతరం ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని లోయపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి అంగోత్ రఘురాం తెలిపారు. శుక్రవారం ఆయన సూర్య మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ.. గ్రామ పెద్దలు తనను గ్రామ సర్పంచ్‌గా గెలిపిస్తే ముందుగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. నిత్యం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ.. గ్రామంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా తన సమస్యగా భావించి పరిష్కరిస్తానన్నారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించి, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ప్రజా సమస్యలపై గళమెత్తే నాయకుడిగా పనిచేస్తానని, గ్రామస్థుల అందరి సహకారంతో గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామ ప్రజల ఆశీస్సులు, యువత సహకారాన్ని అందించి గెలిపించాలని కోరారు.

## అంబోత్ తండా గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా రాణి శ్రీనివాస్ నామినేషన్




మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05) : మూడవ విడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం అంబోత్ తండా గ్రామ బీఆర్‌ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా అంబోత్ రాణి శ్రీనివాస్ నామివేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి అంబోత్ రాణి శ్రీనివాస్ మాట్లాడుతూ.. అంబోత్ తండా గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. గ్రామంలో ఇంకా పరిష్కారం కావాల్సిన సమస్యలు ఉన్నాయని, వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు. గ్రామంలోని మహిళా సంఘాల, గ్రామస్థుల సలహాలు, సహాకారంతో ముందుకు సాగుతానని అన్నారు. గ్రామ ప్రజలందరి సహకారంతో గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రఘు తదితరులు పాల్గొన్నారు.

# చౌదరి గూడెం గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా సాబెరబేగం ను ఆశీర్వదించండి



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( డిశంబర్:5): మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా సాబెరబెగం నన్ను గెలిపించాలని అమే కోరారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అభ్యర్థిసాబరేబెగం మాట్లాడుతూ గ్రామ పెద్దలు మహిళలు అందరూ కలిసి కట్టుగా బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అమే కోరారు. మన చౌదరి గూడెం గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ బాగా లేదు, తాగునీటి కొరత లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. అంతే కాకుండా ప్రభుత్వ పరంగా ఎన్ని పథకాలు వచ్చిన మొదట నిరుపేద కుటుంబాలకు లబ్ధి చేకూరే విధంగా కృషి చేస్తానని అమే అన్నారు. ఇంకా గ్రామములో ఇప్పటికీ మట్టి రోడ్డు లు ఉన్నాయని అమే గుర్తుచేశారు. అట్టి రోడ్లను సి సి రోడ్లు ఆయా కాలనీలో వేస్తానని సర్పంచ్ అభ్యర్థి సాబెరాబెగం అన్నారు. గ్రామములో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారో నాకు తెలుసని అమే తెలిపారు. నన్ను మీ అమూల్య మైన ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అమే గ్రామ పెద్దలు మహిళల నుకొరారు.

# బిఅర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గోరటి వెంకటేశం నామినేషన్ దాఖాలు



యాచారం, మేజర్ న్యూస్ (డిసెంబర్ 5): యాచారం మండలం సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా నంది వనపర్తి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు నందీశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం బారి ఎత్తున్న ర్యాలీగా నామినేషన్ కేంద్రం వద్దకు చేరుకొని నందివనపర్తి బి అర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గోరటి వెంకటేశంతో శుక్రవారం నామినేషన్ వేయించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ డాక్టర్ రాజు నాయక్ మాట్లాడుతూ...పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన వెంకటేశంను గెలిపించి,సర్పంచ్ చేయాల్సిన భాద్యత ప్రతి కార్యకర్త పై ఉందని, సమిష్టి కృషి తో అందరు పనిచేయాలని పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో పేద ప్రజల కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేయాలనీ, గెలుపే లక్ష్యంగా, గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ప్రజలకు వివరించాలని తెలిపారు. అనంతరం సర్పంచ్ అభ్యర్థి గోరటి వెంకటేశం మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందే బి అర్ ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లనే అని ప్రజలకు గొప్పగా చెప్పుకొని ముందుకు సాగుతూ తన గెలుపే లక్ష్యంగా గడప గడపకు వెళ్ళి ప్రచారం చేస్తూ ప్రజలను కలుస్తాను అన్నారు. నంది వనపర్తి గ్రామ ప్రజలు నన్ను ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు. సర్పంచ్ గా తనను గెలిపిస్తే గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని, బి ఆర్ ఎస్ ప్రజలకు ఎలాంటి లోటు లేకుండా మౌలిక వసతులు కల్పిస్తాను అని తెలిపారు. ఓటు వేసి ఆశీస్సులు అందిచాలని విజ్ఞప్తి చేస్తూ కోరారు. ఈ కార్యక్రమంలోనందివనపర్తి పార్టీ పెద్దలు, పార్టీ సీనియర్ నాయకులు ఐలాపురం నర్సిరెడ్డి కంబాలపల్లి లక్ష్మీకాంత్ రెడ్డి గ్రామశాఖ అధ్యక్షులు ఒంగురు రాజు(రమేష్), ప్రధాన కార్యదర్శి యంజాల చందు, మాజీ ఉప సర్పంచ్ మూడేడ్ల గోవర్ధన్ రెడ్డి, నాయకులు కొండపురం జంగయ్య, గౌర శేఖర్, నిట్టి బీరప్ప, సత్యనారి, గడల నారాయణ, ముక్కాల యాదయ్య, కే యాదయ్య, పంది జయరాజ్, కార్యకర్తలు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.

# చివరి రోజు పోటాపోటీగా నామినేషన్లు




కందుకూరు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 05): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బాగంగా చివరిరోజు నామినేషన్లు అధిక సంఖ్యలో దాఖలు అయ్యాయి. కందుకూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నిమ్మ అంజిరెడ్డి నామినేషన్లు వేసారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి పాల్గొన్నారు.సాయిరెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా కొంగళ్ల అనితకృష్ణ నామినేషన్ వేసారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తినేని వెంకట్రామ్‌రెడ్డి పాల్గొన్నారు.




# అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లను గెలిపించాలి

**రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్**



శంషాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05) : గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా శంషాబాద్ మండలంలో వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా ఆయాగ్రామాల్లో పర్యటించారు. ఈసందర్భంగా శంషాబాద్ మండలంలో నర్ఖూడలో శేఖర్ యాదవ్, చౌదరిగూడలో లింగం, కవ్వగూడ రమేష్ యాదవ్ లకు మద్దతుగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు పోవాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అందుకు నేడు అన్ని పంచాయతీలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో సర్పంచులుగా గెలిపించాలని తెలిపారు.

# జిల్లా కలెక్టరేట్‌లో సీఈఏ సమావేశం

## ప్రైవేట్ వైద్య సంస్థలపై కఠిన నిర్ణయాలు




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్,05):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్. సీ. ఉమా గౌరి ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శుక్రవారం క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ అథారిటీ సమావేశం జరిగింది. జిల్లాలోని ప్రైవేట్ వైద్య సంస్థల్లో సీ.ఈ.ఏ నిబంధనల అమలు, రిజిస్ట్రేషన్–రీన్యువల్, రికార్డుల పరిశీలన, పర్యవేక్షణ చర్యలపై సమగ్రంగా చర్చించారు.

జిల్లాలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రతి ప్రైవేట్ వైద్య సంస్థ తప్పనిసరిగా సీ.ఈ.ఏ రిజిస్ట్రేషన్, రీన్యువల్ పూర్తి చేయాలని సమావేశం నిర్ణయించింది. నిబంధనలు అమలు చేయని సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిటీ స్పష్టం చేసింది. వైద్య సేవల పారదర్శకత, రికార్డుల నిర్వహణ, పరికరాల లభ్యత, మానవ వనరుల ప్రమాణాలపై సంబంధిత సంస్థలకు సూచనలు జారీ చేశారు.

ఈ సమావేశంలో వచ్చిన 24 రీన్యువల్ దరఖాస్తులను పరిశీలించి కమిటీ ఆమోదించింది. తదుపరి చర్యల కోసం ఆ దరఖాస్తులను జిల్లా కలెక్టర్‌కు పంపారు. అదనంగా పి.సి, పి.ఎన్.డి.సి, సరోగసీ, మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ అంశాలను కూడా కమిటీ పరిశీలించి మార్గదర్శకాలు సూచించింది.

ఈ కమిటీ సమావేశం లో మల్కాజిగిరి అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ వెంకట రమణ, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఈ. రవి కిరణ్ రెడ్డి, ఇండియన్ మెడికల్ కౌన్సిల్ ప్రతినిధి డా. వంశీ కృష్ణ, ప్రోగ్రామ్ అధికారి డా. గీత, డిప్యూటీ డెమో ఆఫీసర్ వసంత రెడ్డి, సీ.ఈ.ఏ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా

# ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**● మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**




**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05)** స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో నామినేషన్ చివరి రోజు కావడంతో బిఆర్ఎస్ అభ్యర్థుల ద్వారా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి గులాబీ జెండా ఎగరవెయ్యాలన్నారు.

## మేడ్చల్‌లో మెడిసిటీ ఐఎంఎస్‌లో వారం పాటు

# ఎయిడ్స్ అవగాహన కార్యక్రమాలు




**మేడ్చల్ ,మేజర్ న్యూస్, (డిసెంబర్ 5):** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం (డిసెంబర్ 1)ను పురస్కరించుకొని, ఘనపూర్‌లోని మెడిసిటి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కమ్యూనిటి మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో వారం రోజులపాటు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఎయిడ్స్ వ్యాధి నివారణ, చికిత్స, జాగ్రత్తలపై ప్రజల్లో చైతన్యం పెంచే లక్ష్యంతో, వైద్య కళాశాల వివిధ విభాగాలు ఈ కార్యక్రమాలలో భాగస్వా మ్యం అయ్యాయి. మొదటగా యంబిబియస్ విద్యార్థులతో ప్రత్యేక ముగ్గుల పోటీ నిర్వహించగా, ఎయిడ్స్‌పై సందేశాత్మకంగా రూపుదిద్దిన రంగవల్లులు అందర్నీ ఆకట్టుకున్నాయి. అనంతరం పిజి విద్యార్థులు ఎయిడ్స్‌కు సంబంధించిన సాంకేతిక అంశాలు, నివారణ, చికిత్సా పద్ధతులను ప్రతిబింబించే పోస్టర్ ప్రదర్శనను ఏర్పాటు చేశారు.




శుక్రవారం కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన ప్రధాన కార్యక్రమంలో గైనకాలజీ విభాగపు పిజి విద్యార్థులు గర్భిణీకి ఎయిడ్స్ నిర్ధారణ అయినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించే స్పందనీయ నాటికను ప్రదర్శించారు. గైనకాలజీ విభాగం హెచ్ఓడీ డా. కల్పన మార్గనిర్దేశంతో రూపొందించిన ఈ నాటిక హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మహిళలు, వారి కుటుంభ సభ్యుల్లో ప్రత్యేక అవగాహన కల్పించింది.

అదేవిధంగా అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటి మెడిసిన్ విభాగం స్థానిక వైద్యులతో కలిసి కరపత్రాల పంపిణీ, ఉపన్యాసాలు నిర్వహించి రోగుల్లో చైతన్యం పెంచారు.

ఈ సందర్భంగా ఎంఐఎంఎస్ ప్రిన్సిపాల్ డా. దేవేంద్ర సింగ్ నేగి మాట్లాడుతూ, "ఎయిడ్స్‌పై అవగాహన పెంచడం సమాజ ఆరోగ్య రక్షణకు అత్యంత కీలకం. ముఖ్యంగా యువతకు సరైన సమాచారం అందడం ద్వారా ఈ వ్యాధిని అరికట్టవచ్చు" అన్నారు. అలాగే డా. శైలేంద్ర, వైస్ ప్రిన్సిపాల్‌బీ డా. గీత, మెడికల్ డైరెక్టర్, మెడిసిటీ హాస్పిటల్‌బీ డా.బ్రిగ్ లియో ఎస్. వాజ్, హెచ్ఓడీ, కమ్యూనిటి మెడిసిన్‌బీ డా. కల్పన, హెచ్ఓడీ గైనకాలజీబీ డా. హేమలత, అసోసియేట్ ప్రొఫెసర్‌బీ పిజి విద్యార్థులు, రోగులు మరియు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వల్లి దేవ సేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం...



**మేడిపల్లి మేజర్ న్యూస్ డిసెంబర్ 05:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ పంచవటి కాలనీలో శ్రీశ్రీశ్రీ పంచవటి విఘ్నేశ్వర స్వామి ఆలయంలో గురువారం సాయంత్రం శ్రీవల్లి దేవ సేన సమేతసుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ వల్లి దేవ సేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణాన్ని ఆలయ ప్రధాన అర్చకులు శరత్ కుమార్ శర్మ, వేద పండితులు ఘనంగా చేశారు. ఈ శ్రీ వల్లి దేవ సేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణంలో ముఖ్య అతిథులుగా స్థానిక మాజీ కార్పొరేటర్ కె.సుభాష్ నాయక్, 15వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్, పంచవటి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మణిరామ్ నాయక్, ఆలయ కమిటీ సభ్యులు మరియు బీజేపీ నాయకులు రాజిడి వెంకట్ రెడ్డి, జైపాల్ రెడ్డి, శేషగిరి రావు, వివిధ కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, భక్తులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జక్కా వెంకట్ రెడ్డి (జెవిఆర్) జన్మదిన వేడుకలు...



**మేడిపల్లి మేజర్ న్యూస్ డిసెంబర్ 05 :** పీర్జాదిగుడా మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నేతలు అభిమానులు కేక్ కట్ చేసి గజమాల వేసి శుభాకాంక్షలు తెలుపారు. అనంతరం జెవి ఆర్ మాట్లాడుతూ నాపట్ల అభిమానం చూపిన కాలనీ సంఘాలకు, కార్యకర్తలకు ఎల్లప్పుడు ఋణపడి ఉంటానని అన్నారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు మధుసూదన్ రెడ్డి,మాధావి రఘుపతి రెడ్డి,మాజీ కో ఆప్షన్ నదియజావిద్ ఖాన్, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రఘువర్ధన్ రెడ్డి,మహిళ అధ్యక్షురాలు నిర్మల, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# రూపాయి పతనం వల్ల మన దేశానికి లబ్ధికంటే నష్టమే ఎక్కువ

### తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండు రంగారెడ్డి

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04) :** రూపాయి పతనం వల్ల మన దేశానికి లబ్ధికంటే నష్టమే అధికమని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రూపాయి పతనంలో రికార్డుల మీద రికార్డులను బద్దలు కొడుతుంటే ప్రజల జేబులకు చిల్లు పడుతుంటే కేంద్ర బీజేపీ సర్కార్ ఉలుకు పలుకు లేకుండా గుడ్లప్పగించి చూస్తున్నారు. వాజ్‌పాయి పాలనలో రూపాయి విలువ రూ. 43.35 ఉండగా మన్మోహన్‌సింగ్ అధికారంలోకి వచ్చాక రూ.45.10 అయ్యిందన్నారు. మోదీ పదవీ స్వీకరణ చేసిన తర్వాత రూ.62.33గా ఉందని, ప్రస్తుతం రూ. 85-90 దగ్గరకు వచ్చిందని తెలిపారు. 1947లో స్వాతంత్ర్య వచ్చినప్పుడు రూపాయి విలువ డాలర్‌కు రూ.3.30 ఉందని తెలిపారు. రూపాయి విలువ పతనం అవుతుంటే.. ఇతర దేశబూలు ఆవకాశంగా తీసుకుంటున్నాయన్నారు. విదేశాల నుంచి మన దేశానికి డబ్బులు పంపేవారికి సంతోషం కలిగిస్తుంటే.. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువుల భారం కోట్లాది సామాన్యులపై పడుతుందన్నారు. రూపాయి పతనం వల్ల లబ్ధికంటే మనకు నష్టమే జరుగుతుందన్నారు. ద్రవ్యోల్బనం, దాంతో ధరల పెరుగుదలకు దారి తీస్తుందన్నారు. దీని వల్ల కొనుగోలు శక్తి తగ్గుందని, చమురు దిగుమతి బిల్లుపెరిగి అందరిపై భారం పెరుగుతుందని, విదేశాల నుంచి రుణాలు పొందిన కంపెనీల మీద భారం పెరుగుతుందని, పరోక్షంగా పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు.






# అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 5):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ సూచించారు. శుక్రవారం కొడంగల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పోలింగ్, అసిస్టెంట్ పోలింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చూడాలన్నారు. పోలింగ్, కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి అనుమానాలకు తావు ఇవ్వకుండా ప్రతీ విషయాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నా రు. అధికారులు ఎన్నికల నిబంధనలకనుగుణంగా విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి గుర్తులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటూ మౌలిక సదుపాయాలను ముందస్తుగానే సమకూర్చుకోవాలని సూచించారు. ప్రతీ ఓటరు స్లిప్పును పరిశీలించి ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలన్నారు. పోలింగ్ సమయానికి అధికారులు ఎన్నికల సామాగ్రిని ముందస్తుగానే సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల్లో విధులు నిర్వహించే సిబ్బంది ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కలెక్టర్ వెంబడి తహసీల్దార్ రాంబాబు, ఎంపీడీవో ఉషశ్రీ తదితరులు ఉన్నారు.



శిక్షణలో పాల్గొన్న పోలింగ్, అసిస్టెంట్ పోలింగ్ అధికారులు

# దుద్యాల వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



కొనుగోలు కేంద్ర నిర్వాహకులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**బొంరాస్ పేట్,దుద్యాల,మేజర్ న్యూస్ సెంబర్ (శుక్రవారం5):** దుద్యాల వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. మండల కేంద్రం లోని దుద్యాల రైతు వేదిక ఆవరణలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వారి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు ధాన్యము కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన వడ్లు కొనుగోలు చేయాలని అన్నారు.వరి ధాన్యం నిల్వలు ఎక్కువగా ఉన్నాయని గమనించి ధాన్యాన్ని వెంటనే రైసు మిల్లులకు తరలించాలని నిర్వాహకులను సూచించారు. వడ్లు కొనుగోలు చేసిన తర్వాత డబ్బులు కూడా రైతు ఖాతాలో త్వరగా వచ్చేందుకు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేయాలని సూచించారు, ధాన్యం కొనుగోలు విషయంలో గాని తరలించేందుకు లారీలు కానీ, గని బ్యాగులు ఇంకేదైనా సమస్యలు ఉంటే వెంటనే నా దృష్టికి తేవాలని కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు కలెక్టర్ కలెక్టర్తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుద్యాల తహసిల్దార్ కిషన్ నాయక్, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రంలో భారీగా వరి ధాన్యం నిలువ ఉన్న విషయంపై చర్చిస్తున్న ఎంఆర్‌ఓ ఎంఆర్‌ఓతో చర్చిస్తున్న కలెక్టర్

# కళాశాల భవనానికి నాట్కో భారీ విరాళం

### రూ. 50 లక్షల చెక్కు అందించి ఔదార్యం

**షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 05):** షాద్‌నగర్ పట్టణంలో దాతల సహకారంతో ఎమ్మెల్యే నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనానికి శుక్రవారం భారీ విరాళం అందింది. శుక్రవారం నాట్కో పరిశ్రమ ప్రతినిదులు లక్ష్మినారాయణ, మేనేజర్ సత్యనారాయణ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలసి రూ.50 లక్షల చెక్కును అందించి భారీ విరాళాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ నాట్కో పరిశ్రమ యాజమాన్యం ప్రభుత్వ కళాశాల భవన నిర్మాణానికి ఇంత పెద్ద ఎత్తున విరాళం అందించి ఉదారత చాటుకుంటారని ఊహించలేదన్నారు. మంచి పని కోసం వారు అందించిన సహాయ సహకారాలు చిరస్మరనీయంగా నిలిచిపోతాయన్నారు. నాట్కో పరిశ్రమ వారు షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారని అన్నారు. పేదలకు అవసరమైన వైద్య, ఔషద సేవలతో పాటు పలు పాఠశాలలను, స్వచ్ఛమైన తాగునీటి సరఫరాను అందించారని గుర్తుచేశారు.



ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు రూ.50 లక్షల విలువైన చెక్కును అందిస్తున్న నాట్కో ప్రతినిధులు

అనంతరం నాట్కో కంపనీ ప్రతినిధులు సత్యనారాయణ, లక్ష్మినారాయణ మాట్లాడుతూ పేద విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీసుకున్న నిర్ణయాన్ని తెలుసుకుని కంపనీ యాజమాన్యం ముగ్దులై పోయిందన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాల్లో నాట్కో పరిశ్రమ కూడా భాగస్వామ్యం కావాలనే ఉద్దేశ్యంతో రూ.50 లక్షల విలువైన చెక్కును అందించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ప్రజలకు సేవ చేసే మంచి కార్యక్రమాల్లో పరిశ్రమ తరపున ఎప్పుడు తమ వంతుగా సహాయ సహకారాలు అందించడానికి ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అగ్గనూరి భస్వం, చెంది తిరుపతి రెడ్డి, సాయి కృష్ణ, ఇబ్రాహిం, శ్రీనివాస్ యాదవ్, రాజేందర్ రెడ్డి, ముబారక్, సీతారాం, అర్జున్ లక్ష్మణ్, మాణిక్యం, అశోక్, అనిల్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# తల్లారం, దుద్దాగు గ్రామాభివృద్దే నా లక్ష్యం

### సర్పంచ్ అభ్యర్థి కె.శ్రీలతమాణిక్యం



**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 5):** తల్లారం, దుద్దాగు గ్రామాభివృద్దే నా లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి కె.శ్రీలతమాణిక్యం అన్నారు. తల్లారం, దుద్దాగు గ్రామాల ప్రజల ఆశీర్వాదం కావాలంటూ ప్రచారం చేపట్టారు. తల్లారం, దుద్దాగు గ్రామాల ప్రజలు ఆశీర్వాదిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. నిత్యం ప్రజల్లో ఉంటానని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు అందించడమే నా లక్ష్యమన్నారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. తల్లారం, దుద్దాగు ప్రజల ఆశీస్సులు, యువత సహకారం అందించి తనను గెలిపించాలని కోరారు.

# మమత శ్రీనివాస్ గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలపిద్దాం...

● ఉంగరం గుర్తుకు ఓటు వేద్దాం ● గ్రామాన్ని అభివృద్ధి పరుచకుందాం




పెద్దేముల్ మండల అడ్కిచెర్ల గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు




బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మమత శ్రీనివాస్ గౌడ్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 05)**: పెద్దేముల్ మండల అడ్కిచెర్ల గ్రామ పంచాయతి బీఆర్ఎస్ పార్టీ నుండి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కావెలి మమత శ్రీనివాస్ గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలపిద్దామని అడ్కిచర్లె బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల అడ్కిచెర్ల గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి మమత శ్రీనివాస్ గౌడ్‌తో పాటు అన్ని వార్డుల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలపించాలన్నారు. సర్పంచ్ అభ్యర్థి మమత శ్రీనివాస్ గౌడ్‌తో పాటు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గోని గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింట తిరిగి ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిని గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు.

భారీ మెజార్టీతో గెలపించాలని సీనియర్ నాయకులు ఓటర్లను కోరాడు. తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి హయంలో పల్లెలు, తండాలు, గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి పడుతుందని తెలియచేశారు. బీఆర్ఎస్ పాలనల్లో తప్ప కాంగ్రెస్ పాలనలో ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు.

బీఆర్ఎస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించి సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డుల అభ్యర్థులను భారీ మెజార్గీతో గెలపించాలని కోరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప ఇంత వరకు ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. వారితో పాటు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# కత్తెర గుర్తుకు ఓటు వేద్దాం సువర్ణ ధన్‌సింగ్‌ను గెలిపిద్దాం...

● తండాను అన్ని విధాల అభివృద్ధి పరుచుకుందాం




పెద్దేముల్ మండల ఊరేంటితండాల్లో సర్పంచ్ భరిలో ఉన్న సర్పంచ్ అభ్యర్థి సువర్ణ ధన్‌సింగ్ కత్తెర గుర్తు



ఊరేంటితండా సర్పంచ్ అభ్యర్థి సువర్ణ ధన్‌సింగ్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 05)**: పెద్దేముల్ మండల ఊరేంటితండా గ్రామంలో బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సువర్ణ ధన్‌సింగ్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించుకోవాలని మాజీ ఎంపీటీసీ సభ్యుడు ధన్‌సింగ్ అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల ఊరేంటితండా గ్రామంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు ఇంటింట ప్రచారం నిర్వహించి సువర్ణ ధన్‌సింగ్‌ను మండలంలోనే భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. సువర్ణ ధన్‌సింగ్‌ను గెలపించి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకోవాలన్నారు. తండాలు అభివృద్ధి చెందాలంటే తప్పకుండా ఓటు వేయాలని, గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకోవాల న్నారు. ముఖ్యంగా గ్రామంలో విధిలైట్లతో పాటు సీసీ రోడ్లు, తాగునీటి సమ స్య రాకుండ చుసుకోవచ్చన్నారు. సర్పంచ్ అభ్యర్థి సువర్ణ ధన్‌సింగ్‌తో పాటు పంచాయతి వార్డులకు గెలపించాలని కోరారు. కరుణాటక సరిహద్దులో ఉన్న తండాను అన్ని విధాల అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో తండా నాయకులు, యువకులు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గోన్నారు.

## హకింపేట్ స్పోర్ట్స్ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ...

## విద్యార్థుల సమస్యలను తెలుసుకున్న బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు గోగుల సరిత



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్, (డిసెంబర్, 5)**: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తూముకుంట మున్సిపల్ హకింపేట్ స్పోర్ట్స్ పాఠశాలను బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు గోగుల సరిత ఆకస్మికంగా పరిశీలించారు. దాదాపు 450 మంది బాలురు, బాలికలు నివసిస్తూ విద్యనభ్యసిస్తున్న ఈ పాఠశాలలో ఆమె వసతిగృహాలను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతపై సరిత సమగ్రంగా ఆరాతీశారు. వంటశాల, భోజనశాల, పరిశుభ్రత సంబంధిత అంశాలపై ఆమె అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కమీషన్ సభ్యురాలు సరిత మాట్లాడుతూ,.. "ఈ స్పోర్ట్స్ స్కూల్స్ ప్రధాన ఉద్దేశ్యం పిల్లలను మానసికంగా, శారీరకంగా బలంగా తీర్చిదిద్దడం. రాష్ట్రానికి విజయాలు తెచ్చే మంచి క్రీడాకారులుగా ఎదగడానికి వారికి ప్రత్యేక శ్రద్ధ, సరైన శిక్షణ, అవసరమైన సదుపాయాలు అందించాలి" అని సూచించారు. విద్యార్థుల సంక్షేమంలో ఎలాంటి లోపాలు ఉండకూడదని, సమస్యలను వెంటనే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.



# జనగాంలో ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

## పెద్ద ఎత్తున పాల్గోన్న అయ్యప్ప స్వాములు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 05)**: పెద్దేముల్ మండల జనగాం గ్రామంలో శుక్రవారం అయ్యప్ప స్వామి పడిపూజ ఘనంగా జరిగింది. పెద్దేముల్ మండల జనగాం గ్రామా నికి చెందిన దోరోళ్ల వెంకటమ్మ-ఆంజిల్‌రెడ్డి కుమారుడు మధు సుదన్‌రెడ్డి (కన్యస్వామి) అధ్వర్యంలో ఆయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించారు.

పెద్దేముల్ మం డలంతో పాటు తాండూరు, వికారాబాద్, దారూర్, బంట్వారంతో పాటు పలు మండలాల అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గోన్నారు. గ్రామ పెద్దలు పడిపూజలో పెద్ద సంఖ్యలో పాల్గోన్నారు. పడి పూజ అనంతరం అయ్యప్ప స్వామి భక్తులకు అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. పూజల్లో నరేందర్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డిలు పాల్గోన్నారు.



పెద్దేముల్ మండల జనగాంలో అయ్యప్ప పడిపూజ నిర్వహిస్తున్న దృశ్యం



అయ్యప్పను ఊరేగిస్తున్న భక్తులు



అయ్యప్ప స్వామికి పూజలు చేస్తున్న దృశ్యం



పడి పూజల్లో పాల్గోన్న మధుసుదన్‌రెడ్డి కుటుంబ సభ్యులు

# పంచాయతీలలో జోరుగా బుజ్జగింపులు, ఆఫర్లు

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05) గ్రామపంచాయతీ ఎన్నికలలో నామినేషన్ల దాఖలు చేసినవారిని ఉపసంహరించుకోవాలని కొందరు అభ్యర్థులు బుజ్జగింపులకు దిగి ఆఫర్లు సైతం ఇస్తున్నారు. ఆమనగల్లు మండలంలో 13 గ్రామ పంచాయతీలకు గాను కోనాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానం ఏకగ్రీవం కాగా మిగిలిన 12 గ్రామ పంచాయతీల కు ఎన్నికలు జరుగుతున్నాయి. నామినేషన్ల దాఖలు ప్రక్రియ పూర్తికావడంతో కొందరు అభ్యర్థులు నామినేషన్లు వేసిన వారు ఎక్కడ తమ ఓట్ల కు గండి కొడతారోనని భయంతో వారిని ప్రసన్నం చేసుకునేందుకు సర్వశక్తులు వడ్డిస్తున్నారు. ఎలాగైనా వారిచే నేటి వరకు నామినేషన్ల ఉపసంహరణ కు పావులు కదుపుతున్నారు. మెజార్టీ గ్రామ పంచాయతీలు తమ ఖాతాలో వేసుకునేందుకు అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష బి ఆర్ ఎస్ సైతం తమ వంతు ప్రయత్నాలు చేస్తుంది. బరిలో ఉన్న అభ్యర్థులను తప్పించడానికి నేతలు శతవిధాల ప్రయత్నం చేస్తూ అవసరం అయితే ఆఫర్లు సైతం ఇస్తూ భవిష్యత్తులో ఇతర అవకాశాలు కల్పిస్తామని హామీల వర్షం కురిపిస్తున్నారు. ఇలా ఉండగా అభ్యర్థుల ఆఫర్ల కు లొంగి అవకాశం కల్పించి మద్దతు ఇస్తారా అన్న చర్చ మండలంలో రాజకీయ వర్గాలలో జోరుగా సాగుతుంది.

## తుర్కయంజాల్ మున్సిపాలిటీని ఎల్బీనగర్ జోన్‌లో కలుపుతూ జీవో రిలీజ్ చేసేంతవరకు పోరాటం ఆగదు

### తుర్కయంజాల్ బీజేపీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహా రెడ్డి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( డిసెంబర్ 05 ) :తుర్కయంజాల్ మున్సిపాలిటీని చార్మినార్ జోన్ లో కలపడాన్ని నిరసిస్తూ గురువారం తుర్కయంజాల్ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో చేసిన ధర్నాకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంకు వణుకు పుట్టిందని, తప్పును కప్పిపుచ్చుకోవడానికి తుర్కయంజాల్ మున్సిపాలిటీని హడాహుడిగా ఎల్బీనగర్ జోన్ లో కలపడం జరిగిందని తుర్కయంజాల్ బీజేపీ శాఖ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం రాగన్నగూడలోని బీజేపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధారాబాదరగా ప్రొసీజర్ ఫాలో కాకుండా జీవో విడుదల చేసి తుర్కయంజాల్ మున్సిపాలిటీని చార్మినార్ జోన్ లో కలపడం సరికాదని,రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం జీవో రిలీజ్ చేసేవరకు భారతీయ జనతా పార్టీ పోరాటం ఆపేదిలేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సిమోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్, రాష్ట్ర బీజేపీ ఎస్సీ మోర్చా కార్యదర్శి కొండ్రు పురుషోత్తం, తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం వైస్ చైర్మన్ కొత్త రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు తూళ్ళ నరసింహ గౌడ్,కందాల బల్దేవ్ రెడ్డి, మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు గుండా కృష్ణ, నాగరాజ్, ప్రధాన కార్యదర్శులు కొలను రవీందర్ రెడ్డి, నందగిరి సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లేడు గ్రామ కాంగ్రెస్ అభ్యర్థిగా బెక్కాం మౌనిక శశిధర్‌ను ఆదరించండి..

- ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి మౌనిక



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( డి శంబర్:5): మండల పరిధిలోని జిల్లేడు గ్రామ ము లో కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా బెక్కమ్ మౌనిక శశిధర్ నన్ను గెలిపించాలని అమే కోరారు. సర్పంచ్ అభ్యర్థి మౌనిక శశిధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, అలాగే మన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న అభీష్ట మేరకే నన్ను సర్పంచ్ అభ్యర్థి గా పోటీచేయాలని ఆదేశించాడు అని ఆమె తెలిపారు. మన గ్రామము లో గత పది సంవత్సరాలుగా గత బి ఆర్ ఎస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని అమే తెలిపారు. మీరు అందరూ కలిసి కట్టుగా ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అమే కోరారు. మన గ్రామము లో డ్రైనేజీ, కరెంట్, వీధులలో మట్టిరోడ్లు లేకుండా, సి సి రోడ్లు ఎమ్మెల్యే శంకరన్న తో మంజూరీ చేయించి అభివృద్ధి పథంలో గ్రామాన్ని ముందుకు తీసుకెళ్తానని అమే తెలిపారు.

## సామాజిక సేవా సంతోషం కలుగ చేస్తుంది : సామాజిక వేత్త కందకట్ల సిద్దురెడ్డి





శంషాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05) శంషాబాద్ మున్సిపలిటీ ప్రభుత్వం కళాశాల ప్రాణంలో సామాజిక వేత్త కందకట్ల సిద్దురెడ్డి స్వచ్ఛందంగా 80 లక్షల సొంత నిధులతో నూతన బాస్కెట్‌బాల్ కోర్టు, కళాశాలలో వివిధ మౌళిక సదుపాయాలు కల్పించారు ఈ కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేస్తూ ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజంలో స్వచ్ఛంద సేవచేయడానికి కొందరు మాత్రమే గొప్ప మార్గంలో ప్రయాణిస్తున్నారు అందులో ఒకరు శంషాబాద్ లో కందకట్ల సిద్దురెడ్డి అన్నారు. ఆయన శంషాబాద్లో పలు పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి విద్యార్థులో మహనీయులుగా స్థానం సంపాదించుకున్న గొప్ప వ్యక్తి అన్నారు. సిద్దురెడ్డి మార్గంలో మంచి ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. ఈ సందర్భంగా కందకట్ల సిద్దురెడ్డి మాట్లాడుతూ... నా చిన్నతనంలో అనుభవించిన కష్టం నేడు అరకొర వసతులతో విద్యార్థులు అనుభవిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా శంషాబాద్ ప్రభుత్వ కళాశాలలో నా దృష్టికి వచ్చిన సమస్య పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చాను అందులో భాగంగా ఈ రోజు బాస్కెట్‌బాల్ కోర్టు, కొన్ని మౌళిక వసతులు కల్పించామన్నారు. ఈ కార్యక్రమం కోపం నా మూర్తి ఆదర్శంగా తీసుకుని చేసామన్నారు. సామాజిక సేవా సంతోషం కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి, గణేష్ గుప్తా, వెంకటేష్ గౌడ్, చంద్రారెడ్డి, కాలేజీ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తుమ్మల పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా సనాల్ సలీంను ఆశీర్వదించండి



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( డి శంబరు:5): మండల పరిధిలోని తుమ్మల పల్లి గ్రామములో కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా సానాల్ సలీం ను ఆశీర్వ దించి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అమే కోరారు. గ్రామ సర్పంచ్ అభ్యర్థి సనల్ సలీం మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు రకాల పథకాలు అమలు తీరుపై గ్రామములోని నిరుపేదల సొంతింటి కళ నెరవే రుతుంధని అమే అన్నారు. గత పది సంవత్సరాలుగా పాలించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గ్రామములో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని అమే విమర్శించారు. మన గ్రామాభివృద్ధి కోసం మన ఎమ్మెల్యే శంకరన్న కంకణం కట్టుకున్న దని అమే తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్న నాకు గ్రామ పెద్దలు మహిళలు, అందరూ కలిసి కట్టుగా' బ్యాట్, గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అమే కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో పథకాలు అమలు చేస్తున్న కృషిని గుర్తించి నాకు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అమే కోరారు.

## ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవుఎస్సై వెంకటేష్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్0 5 ): ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ వెంకటేష్ హెచ్చరించారు. ఆమనగల్లు పట్టణంలోని బస్టాండ్ లో ఆర్టీసీ బస్సు డ్రైవర్ తోపాటు ప్రయాణికులపై దాడి చేసి, అసభ్య పదజాలంతో దూషించిన ముగ్గురు యువకులను అరెస్టు చేసి శుక్రవారం కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆమనగల్లు పట్టణంతోపాటు మండలానికి చెందిన ముగ్గురు యువకులు మద్యం, గంజాయి తాగి ఆర్టీసీ బస్సును అడ్డగించి, డ్రైవర్ తో పాటు ప్రయాణికుల పై దాడి చేసిన వ్యక్తులపై,ఆర్టిసి డ్రైవర్ ఫిర్యాదు మేరకు ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొల్లు పవన్, చింతలపల్లి గ్రామానికి చెందిన గణేష్, తుపాకుల సూరి అనే ముగ్గురు యువకులు గురువారం సాయంత్రం ఆమనగల్లు బస్టాండ్ లో బస్సును అడ్డగించి డ్రైవర్ తో పాటు ప్రయాణికుల పై దాడికి పాల్పడ్డారు. డయల్100 నెంబర్ కు సమాచారం రావడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

## కిస్మత్పూర్ శ్రీ చైతన్య పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం




గండిపేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 05) విద్యార్థులు తమ ఆరోగ్యంపై అశ్రద్ధ వహించకూడదు అని కిస్మత్పూర్ శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణకుమారి అన్నారు. శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాన్ని పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు విద్యార్థులకు కంటి దంత పరీక్షలను చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణకుమారి మాట్లాడుతూ... విద్యార్థులు తమ ఆరోగ్యంపై అశుద్ధ వహించవద్దని సూచించారు. భారత దేశంలో అధిక జనాభా ఉండడం దానికన్నా ఆరోగ్యవంతమైన జనాభా ఉండాలని అన్నారు. చిన్ననాటి నుండి విద్యార్థులు యోగ క్రీడలు పిల్లలకు తల్లిదండ్రులు అలవాటు చేయాలని తద్వారా ఆరోగ్యవంతంగా పిల్లలు ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దంత వైద్యులు నయానాబక్షి ,కంటి వైద్యులు మాధురి, దీన్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం హైదరాబాద్ మహానగర పాలక సంస్థ




గండిపేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 05) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం హైదరాబాద్ మహానగర పాలక సంస్థగా మారింది... హైదరాబాద్ మహానగర పాలక సంస్థగా మారడంతో స్థానిక ప్రజల్లో ఎన్నో సందేహాలు మేదులు తున్నాయి?. గతంలో బండ్లగూడ గ్రామపంచాయతీ గా ఉన్నప్పుడు స్థానికంగా ఏవైనా సమస్యలు ఉంటే వార్డ్ నెంబర్ కు సర్పంచ్ దృష్టితో తీసుకు వెళ్లేవారు ఆ సమస్యలు అప్పటికప్పుడే పరిష్కారం అయ్యేవి. దాని తర్వాత మున్సిపాలిటీగా మున్సిపల్ కార్పొరేషన్ గా మారిన తర్వాత స్థానికుల సమస్యలకు కొంత కాలయాపన జరుగుతుండేదని స్థానికులు గుర్తు చేశారు. మరి ఇప్పుడు జిహెచ్ఎంసి గా మారిన తర్వాత తాము ఎదుర్కొంటున్న సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతాయా లేక అధికారుల చుట్టూ తిరగవలసి వస్తుందా అని సందేహం స్థానికుల్లో మెదులుతుంది.

## అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్



గండిపేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 05)అయ్యప్ప స్వామి మహా పడిపూజ ను కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించిన నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్.

## గాజీపూర్ తలారి సుశీల వీరప్పను

# భారీ మెజార్టీతో గెలపిద్దాం...

● గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పరుచుకుందాం

● మాజీ సర్పంచ్ వీరప్ప

పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 05)ః

పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామ పంచాయతి బీఆర్ఎస్ పార్టీ నుండి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తలారీ సుశీల వీరప్పను భారీ మెజార్టీతో గెలపిద్దామని గాజీపూర్ మాజీ సర్పంచ్ తలారీ వీరప్ప అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి తలారీ సుశీలతో పాటు అన్ని వార్డుల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలపించాలన్నారు. సర్పంచ్ అభ్యర్థి తలారీ సుశీలతో పాటు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, బీఆర్ఎస్పార్టీ నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గోని గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింట తిరిగి ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిని గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. భారీ మెజార్టీతో గెలపించాలని సీనియర్ నాయకులు మైపాల్‌రెడ్డి , సాయులు గౌడ్‌తో పాటు పలువురు ఓటర్లను కోరాడు. తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి హయంలో పల్లెలు, గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి పడుతుందని తెలియచేశారు. బీఆర్ఎస్ పాలనల్లో తప్ప కాంగ్రెస్ పాలనలో ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించి తలారీ సుశీలతో పాటు అన్ని వార్డుల అభ్యర్థులను భారీ మెజార్గీతో గెలపించాలని కోరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప ఇంత వరకు ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. వారితో పాటు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.



పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామంలో ఇంటింట ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్‌నాయకులు




బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి తలారీ సుశీల వీరప్ప

## సాహిత్ర జైరాం నాయక్‌ను

# భారీ మెజార్టీతో గెలపిద్దాం...

● కత్తెరగుర్తుకు ఓటు వేద్దాం

● తండాను అభివృద్ధి పరుచకుందాం

పెద్దేముల్, మేజర్ న్యూస్ (డిసెండర్ 05)ః

పెద్దేముల్ మండల జైరాంతండా (తట్టెపల్లి) గ్రామ పంచాయతి బీఆర్ఎస్ పార్టీ నుండి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సాహిత్ర జైరాంనాయక్ ను భారీ మెజార్టీతో గెలపిద్దామని బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల జైరాంతండా (తట్టెపల్లి) గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి సాహిత్ర జైరాంనాయక్‌తో పాటు అన్ని వార్డుల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలపించాలన్నారు. సర్పంచ్ అభ్యర్థి సాహిత్ర జైరాంనాయక్‌తో పాటు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, బీఆర్ఎస్పార్టీ నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గోని గ్రామంలో ప్రచారం నిర్వహించారు.

ఇంటింట తిరిగి ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిని గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. భారీ మెజార్టీతో గెలపించాలని సీనియర్ నాయకులు ఓటర్లను కోరాడు. తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి హయంలో పల్లెలు, తండాలు, గ్రామాలు అభివృద్ధి చెందాయ న్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి పడుతుందని తెలియచేశారు. బీఆర్ఎస్ పాలనల్లో తప్ప కాంగ్రెస్ పాలనలో ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు.

బీఆర్ఎస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించి సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డుల అభ్యర్థులను భారీ మెజార్గీతో గెలపించాలని కోరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప ఇంత వరకు ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. వారితో పాటు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.




## ఎల్లంపేట మున్సిపాలిటీలో సమస్యల తిష్ట...

**మేడ్చల్, మేజర్ న్యూస్ - (డిసెంబర్ 5):**

కొత్తగా ఏర్పాటు చేసిన ఎల్లంపేట మున్సిపాలిటీ సమస్యలతో కుంగిపోతోంది. రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి ప్రాథమిక సేవలు అస్తవ్యస్తంగా మారి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. సిబ్బంది కొరత, మౌలిక వసతుల లేమి కారణంగా మున్సిపల్ పాలన పూర్తిగా స్థంభించిన పరిస్థితి నెలకొంది. మున్సిపాలిటీలో కమిషనర్, మేనేజర్‌ను మినహాయించి మిగతా కీలకమైన పోస్టులన్నీ అదనపు బాధ్యతలతో నడుస్తుండటం పెద్ద సమస్యగా మారింది. వేరే మున్సిపాలిటీలకు చెందిన అధికారులు అరుదుగా మాత్రమే కార్యాలయానికి రావడంతో ప్రజలకు అందుబాటులో లేక సమస్యలు పరిష్కారం కాకుండా పేరుకుపోతున్నాయని స్థానికులు వాపోతున్నారు. అసిస్టెంట్ ఇంజనీర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, ఏఈ, శానిటరీ ఇన్స్పెక్టర్, హెల్త్ అసిస్టెంట్, ఆర్ఐ వంటి ప్రధాన పోస్టులు భర్తీ కాకపోవడం తో శాఖలు సక్రమంగా పని చేయలేని పరిస్థితి నెలకొంది. దీంతో రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ సమస్యలు, పారిశుద్ధ్య నిర్వహణ పనులు పూర్తిగా ప్రభావితం అవుతున్నాయి. మున్సిపాలిటీ ఆదాయం-వ్యయాలకు పొంతన లేక సిబ్బంది వేతనాల చెల్లింపులో కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రావాల్సిన సెస్సులు, గ్రాంట్లు సమయానికి రాకపోవడంతో ఆర్థిక పరిస్థితి క్షీణించిందని అధికారులు చెబుతున్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన మున్సిపాలిటీలకు ప్రభుత్వం ప్రత్యేక గ్రాంట్లు ఇవ్వకపోవడంతో అభివృద్ధి నిలిచిపోయిందని స్థానికులు విమర్శిస్తున్నారు. గ్రామీణ వాతావరణంలో ఉన్న ఈ మున్సిపాలి టీలో మౌలిక వసతులు తగినంత లేకపోవడం కూడా ప్రజా సమస్యలను మరింత పెంచుతోంది. మున్సిపాలిటీ సమర్థవంతంగా పనిచేయాలంటే అవసరమైన సిబ్బంది కేటాయించి, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను

# అధిక మెజార్టీతో గెలిపించాలి

● ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



కుల్క చర్లలో అభ్యర్థి ద్వారా నామి నేషన్ దాఖలు చేస్తున్న ఎమ్మెల్యే

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05):**

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను, వార్డు సభ్యులను అధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో నామినేషన్ చివరి రోజు కావడంతో కుల్కచర్ల, కుసుమసముద్రం, బండవెల్కిచర్ల, సాల్విడు తదితర గ్రామాలలో అభ్యర్థుల ద్వారా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు చేరవేస్తూ మండల వ్యాప్తంగా అన్ని స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందే విధంగా కృషి చేయాలన్నారు. ఏకగ్రీవ గ్రామపంచాయతీలకు 20లక్షల నజరానా అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, కాంగ్రెస్ బ్లాక్ టు అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్ తదితరులు ఉన్నారు.



బండవెల్కిచర్లలో అభ్యర్థితో కలిసి నామినేషన్ దాఖలు చేస్తున్న ఎమ్మెల్యే



ఘనపూర్ లో..

# మోహన్ రాజ్ గురు స్వామి 18వ మెట్టు మహా పడిపూజ మహోత్సవం



బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05): మోహన్ రాజ్ గురు స్వామి 18వ మెట్టు మహా పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా, భక్తపరవశంతో నిర్వహించారు. శ్రీశైల గురు స్వామి, వంగేటి ప్రభాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, అశోక్ గురు స్వామి, మోహన్ గౌడ్, వినోద్ తదితర గురు స్వాముల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం భక్తుల సందడి మధ్య జరిగింది.ఈ సందర్భంగా 9వ పాదయాత్ర విజయవంతంగా ముగించుకొని పడి పూజను ధార్మిక రీతుల్లో నిర్వాహించారు. భజనలు, హరినామసంకీర్తనలు, ప్రత్యేక అభిషేకాలు, దీపారాధనతో కార్యక్రమం మరింత ఆకర్షణీయంగా మారిందినీ తెలిపారు.స్థానిక భక్తులు భారీగా హాజరై దేవుని దర్శించుకోవడంతో ఆధ్యాత్మిక వాతావరణం ఆ ప్రాంతమంతా నెలకొంది అన్నారు. వేడుకలను చూసి భక్తులు ఉత్సాహంగా పాల్గొని గురు స్వాములకు అభినందనలు తెలిపారు.

# జిహెచ్ఎంసి సర్కిల్‌లో తొలగించిన కార్మికులను వెంటనే పునర్ విధిలోకి తీసుకోండి

**"పారిశుద్ధ్య కార్మికుల హక్కుల కోసం సీఐటీయూ పోరాట హెచ్చరిక"**



బాలాపూర్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 05): జిహెచ్ఎంసి మీర్ పేట్ సర్కిల్‌లో ఇటీవల విధుల నుంచి తొలగించిన 26 మంది పారిశుద్ధ్య కార్మికులను వెంటనే తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని సీఐటీయూ ఘాటుగా డిమాండ్ చేసింది. ఈ మేరకు సిఐటియు మీర్‌పేట్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లెలగూడ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిఐటియు మీర్ పేట్ కన్వీనర్ దాసరి బాబు అధ్యక్షత వహించారు.
ఆరు నెలల జీతాలు ఇవ్వకపోతే కార్మికులు ఎలా జీవించాలి ప్రశ్నించారు..? జిహెచ్ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు ఆలేటి ఎల్లయ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన, ఆయన మాట్లాడారు..
మున్సిపాలిటీలో పని చేసిన పారిశుద్ధ్య కార్మికులకు ఆరు నెలలుగా జీతాలు ఇవ్వకుండా, ఎలాంటి సమాచారం లేకుండా విధుల నుండి తొలగించడం అత్యంత అన్యాయం,అమానుషం అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్మక్కై కార్మికులపై దాడి చేస్తున్నారని ఆరోపిస్తూ, వెంటనే బకాయి జీతాలు చెల్లించి, ఉద్యోగాల్లోకి తిరిగి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి అని సిఐటియు డిమాండ్ చేస్తూ, తొలగించిన 26 మంది కార్మికులను వెంటనే పునర్విధుల్లోకి తీసుకోవాలి. బకాయి ఆరు నెలల జీతాలు తక్షణమే చెల్లించాలి. జిహెచ్ఎంసి లో విలీనమైన 7 మున్సిపాలిటీలు, 20 సర్కిల్స్ పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు ఉదయం 5:30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు 8 గంటల షిఫ్ట్ ను అమలు చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు%% అవసరమైతే తీవ్ర ఆందోళనలు చేస్తామని సిఐటియు హెచ్చరిక చేశారు.
అధికారులు సమస్యను పరిష్కరించకపోతే, కార్మిక సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు, ఆందోళనలు చేపడతామని సిఐటియు నేతలు స్పష్టం చేశారు.
ఈ సమావేశంలో సిఐటియు సీనియర్ నాయకులు పిల్లల మరి కిషన్, సీఐటీయూ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ నాయకులు లక్ష్మారెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వెంకన్న, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్ధ్య కార్మికులకు ఘన సత్కారం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05):జిహెచ్ఎంసి జల్ పల్లి కార్యాలయ పారిశుద్ధ్య కార్మికులను శుక్రవారం శ్రీరామ కాలనీ శ్రీ రాధాకృష్ణ భజన మండలి ఘనంగా సత్కరించారు. గత వారం రోజులుగా శ్రీరామ కాలనీ శ్రీ రాధాకృష్ణ ఆలయంలో రాధాకృష్ణ భజన మండలి ఆధ్వర్యంలో హరినామ జ్ఞానేశ్వరి గ్రంథ పఠనం నిర్వహిస్తున్న సందర్భంగా, పారిశుద్ధ్య కార్మికులు చేసిన సేవలను గుర్తిస్తూ వారిని శాలువాతో ఘనంగా సత్కరించి, స్వామివారి జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య విభాగం సూపర్వైజర్ బి కుమార్, కార్మికులు, రాధాకృష్ణ ఆలయ కమిటీ సభ్యులు నాగరాజ్, సవిత, అశోక్, సంతోష్, విజయ్ కుమార్, గోరక్, ఉమాకాంత్, భాను దాస్, దీప, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీలో విలీనంపై అబద్ధ ప్రచారం నమ్మొద్దు - "బడంగ్‌పేట్‌కు ప్రత్యేక జోన్ తప్పనిసరి.. కాంగ్రెస్ భరోసా"



బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05): జీహెచ్ఎంసీ పరిధిలోకి శివారు మున్సిపాలిటీల విలీనం అంశంపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రజల్లో అనవసర ఆందోళనలు, భ్రాంతులు సృష్టిస్తున్నాయని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా బడంగ్‌పేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు.నాయకులు మాట్లాడుతూ...ప్రభుత్వం చేపట్టిన పరిపాలనా పునర్వ్యవస్థీకరణ నిర్ణయాలపై కొంతమంది బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.తాత్కాలికంగా బడంగ్‌పేట్ మున్సిపాలిటీ చార్మినార్ జోన్‌లో చేర్చినా, త్వరలో ప్రత్యేక 'బడంగ్‌పేట్ జోన్' ఏర్పాటు ఖాయం మని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఇచ్చిన హామీని నేతలు గుర్తుచేశారు.
కొత్త జోన్ల ప్రతిపాదన పరిశీలనలో బడంగ్‌పేట్ భవిష్యత్తులో బడంగ్‌పేట్ జోన్ లేదా ఎల్‌బీనగర్ జోన్ లో భాగస్వామ్యం అయ్యే అవకాశం ఉందని, మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో ఒకటి లేదా రెండు కొత్త జోన్ల ప్రతిపాదన ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు.మంత్రి శ్రీధర్ బాబు.. కేఎల్ఆర్ కసరత్తు కొనసాగుతుందినీ పేర్కొన్నారు.బడంగ్‌పేట్‌కు ప్రత్యేక జోన్ ఏర్పాటులో మంత్రి శ్రీధర్ బాబు, కేఎల్ఆర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, ఈ దిశగా ప్రభుత్వం త్వరలో నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని, జిల్లా ప్రజా ప్రతినిధులు, కార్పోరేషన్ అధ్యక్షులతోపాటు పలువురు నేతలు చెప్పారు. బీజేపీ %-% బీఆర్ఎస్ అబద్ధ ప్రచారానికి గురి కాకండి అని కాంగ్రెస్ విజ్ఞప్తి
విలీనం పై ప్రచారం జరుగుతున్న అపోహలను నమ్మవద్దని, ప్రజాపాలన ప్రభుత్వం ప్రతి కుటుంబానికి న్యాయం చేస్తుందని నేతలు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రభాకర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్, సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అంకంగారి వెంకటేష్ గౌడ్, పర్వతి రవికాంత్ రెడ్డి, బాలకృష్ణ, స్పెషల్ ప్రెసిడెంట్ శ్రీధర్, రామిడి దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువతి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05):యువతి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బీహార్ రాష్ట్రానికి చెందిన దిలీప్ యాదవ్, అతని భార్య ఉషాదేవి 25 సంవత్సరాల క్రితం తమ జీవనోపాధి కోసం మహేశ్వరం మండలం, ఇమామ్ గూడకు వచ్చి నివాసముంటున్నారు. వారికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారి రెండవ కుమార్తె పింకీ కుమారి (18) ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్షలు ఫెయిల్ అయ్యి, సప్లిమెంటరీ పరీక్షలకు సిద్ధం కావడానికి చదువుకుంటూ ఇంట్లోనే ఉంటుంది. దాదాపు ఆరు నెలల క్రితం వారి కుమార్తె పింకీ ఇన్‌స్టాగ్రామ్ లో బీహార్ కు చెందిన నితీష్ అనే వ్యక్తితో చాటింగ్ చేస్తుండగా, తల్లి మందలించింది. అయితే ఈ నెల 4న ఉదయం కుటుంబ సభ్యులు బయటికి వెళ్లగా, పింకీ ఇంట్లోనే ఉంది. అదేరోజు మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చి చూడగా పింకీ ఇంట్లో కనిపించలేదు. దీంతో వారి కుమార్తె గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల వద్ద వాకబు చేసిన ఫలితం లేకపోయింది.దీంతో కుటుంబ సభ్యులు పహాడి షరీఫ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బంద్‌కు బీజేపీ పిలుపు

**- చార్మినార్ జోన్ విలీనాన్ని నిరసిస్తూ రేపు శాంతియుత ఆందోళన- ప్రతీ పౌరుడు, పార్టీలకు అతీతంగా పాల్గొనాలని విజ్ఞప్తి**




బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05): ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని 27 అర్బన్ మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నేపథ్యంలో, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను చార్మినార్ జోన్‌లో చేర్చిన నిర్ణయాన్ని నిరసిస్తూ రేపు కార్పొరేషన్ వ్యాప్తంగా బంద్ కు పిలుపుగా బీజేపీ ప్రకటించింది.మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్, రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు ఆదేశాల మేరకు ఈ బంద్ కు పిలుపునిచ్చినట్లు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి తెలిపారు. మన ప్రాంత హక్కుల రక్షణ కోసం శాంతియుతంగా నిరసన తెలపాలినీ వారు కోరారు.ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా బడంగ్‌పేట్‌ను చార్మినార్ జోన్‌లో విలీనం చేశారని, ఈ అన్యాయ నిర్ణయాన్ని రద్దు చేయాలని ప్రభుత్వం కోరడమే ఈ బంద్ ప్రధాన ఉద్దేశమని రామకృష్ణారెడ్డి వివరించారు.రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, అన్ని పార్టీల క్యాడర్, స్థానికులు, అందరూ ఏకమై బంద్ మరియు నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యాసంస్థలు,వ్యాపారవేత్తలు,స్వచ్ఛందంగా బంద్‌కు మద్దతు ఇవ్వాలినీ కోరారు. ప్రత్యేకించి విద్యాసంస్థలు, వ్యాపారస్తులు, వృత్తిదారులు, కాలనీ నివాసులంతా స్వచ్ఛందంగా సమ్మెకు మద్దతు తెలపాలని బిజెపి విజ్ఞప్తి చేశారు. రేపు సమయం: ఉదయం 9:30 గంటలకు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట శాంతియుత విధానంలో తమ డిమాండ్‌ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని బీజేపీ నేతలు ప్రజలను కోరుతున్నారు.

# బడంగ్‌పేట్‌ను ప్రత్యేక జోన్‌గా ఏర్పాటు చేయాలి

**"జీహెచ్ఎంసీ కమిషనర్, ముఖ్యమంత్రి కార్యాలయానికి పారిజాత నర్సింహారెడ్డి లేఖల పంపిణీ"**






బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05): బడంగ్‌పేట్‌ను ప్రత్యేక జోన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, ముఖ్యమంత్రి కార్యాలయం, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రామకృష్ణలకు వేర్వేరుగా వినతిపత్ర లేఖలను సమర్పించారు. ఈ సందర్భంగా పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ..
ప్రభుత్వం పరిపాలనా సౌలభ్యం కోసం చేపట్టిన తాత్కాలిక జోన్ కేటాయింపులను బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అవగాహన లేమితో ప్రజల్లో భయాందోళనలు సృష్టించేలా వక్రీకరిస్తున్నాయని విమర్శించారు.
ఒక్కరోజులోనే అధికారులతో మాట్లాడి జోన్లు మార్చించానని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. స్థానిక ఎమ్మెల్యే చేస్తున్న రాజకీయ స్టంట్లను ఆయన ఇలా వ్యాఖ్యానించారు. ప్రజలు ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, ప్రభుత్వం డేటా సేకరణ పూర్తయ్యాకే జోన్లపై తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.బడంగ్‌పేట్ శివారు మున్సిపాలిటీలకు కేంద్ర బిందువు
మున్సిపల్ కార్పొరేషన్‌గా ఇప్పటికే అన్ని సౌకర్యాలు, కార్యాలయాలు, రవాణా వసతులు, సిబ్బంది, మౌలిక వసతులు ఉన్నందున జల్ పల్లి, మీర్‌పేట్, తుక్కుగూడ, ఆదిభట్ల, తుర్కయంజాల్ మున్సిపాలిటీలను కలుపుకొని బడంగ్‌పేట్‌ను ప్రత్యేక జోన్‌గా ఏర్పాటు చేయడం ఉత్తమ పరిపాలనా నిర్ణయం అవుతుందని వివరించారు. అనంతరం కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ..
బీజేపీ ప్రజల్లో వైషమ్యాలు రేకెత్తించే ప్రచారం, బీఆర్ఎస్ ప్రతి రోజూ మారే మాటలతో అయోమయం సృష్టించడం మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొర్రా జగన్ రెడ్డి, నాయకులు దిండు శ్రీనివాస్ గౌడ్, మైనార్టీ చైర్మన్ అఫ్జల్, గిరి ముదిరాజ్, జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఊరేంటితండా నగీన బాయిని
# భారీ మెజార్టీతో గెలపిద్దాం...

కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకుడు రుద్రారం మైపాల్‌రెడ్డి



పెద్దేముల్ మండల ఊరేంటితండా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రాథోడ్ నగీనబాయి

పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 04)ః

పెద్దేముల్ మండల ఊరేంటితండా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రాథోడ్ నగీన బాయికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించాలని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రుద్రారం మైపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండలంలోని ఊరేంటితండా, మంబా పూర్, కందనెల్లితో పాటు పలు గామంలో పాల్గోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థులు భారీ మెజా ర్టీతో గెలవడం ఖాయమన్నారు. ఊరేంతండా సర్పంచ్ రాథోడ్ నగీన బాయిని భారీ మెజార్టీతో గెలపించా లని కోరారు. అధికార పార్టీకి గెలపిస్తే గ్రామాలకు స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారం తో పెద్ద ఎత్తున నిధులు మంజురు చేయడంతో పాటు తండాలు అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యంగా గ్రామంలో విధిలైట్ల తో పాటు సీసీ రోడ్లు, తాగునీటి సమస్య రాకుండ చుసుకోవచ్చన్నారు. సర్పంచ్ అభ్యర్థి రాథోడ్ నగీనబాయితో పాటు పంచాయతి వార్డులకు గెలపించాలని కోరారు. అధికార ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకా రంతో తండాల రూపు రేఖలు మార్చుకోవచ్చ న్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నాయకులు తదితరులు పాల్గోన్నారు.




కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకుడు రుద్రారం మైపాల్‌రెడ్డి

# కత్తెర గుర్తుకు ఓటు వేద్దాం...
# సాయిని మహదేవమ్మకు గెలిపిద్దాం...

గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పరుచుకుందాం



పెద్దేముల్ మండల మంబాపూర్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి సాయిని మహదేవి

పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 05)ః

పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సాయిన మహదేవమ్మకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించాలని కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నారాయణరెడ్డి తెలియచేశారు. శుక్రవారం పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించి మహదేవమ్మను మండలంలోనే భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. మనోహర్‌రెడ్డి నాయకత్వంలో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకోవాలన్నారు. అధికార పార్టీకి గెలపిస్తే గ్రామాలకు స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు మంజురు చేయడంతో పాటు మంబాపూర్ గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యంగా గ్రామంలో విధిలైట్లతో పాటు సీసీ రోడ్లు, తాగునీటి సమస్య రాకుండ చుసుకోవచ్చన్నారు. సర్పంచ్ అభ్యర్థి సాయిని మహదేవమ్మతో పాటు పంచాయతి వార్డులకు గెలపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకుడు సాయిని శ్రీనివాస్‌రెడ్డి , మాజీ ఎంపీటీసీ సభ్యుడు కృష్ణరెడ్డి, మాజీ సర్పంచ్‌లు శ్రావన్‌కుమార్, ప్రకాశం, నారాయణ. కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు మైపూస్ ,దేవాలయ చైర్మన్ ముద్దిని రాములు, నాగేందర్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.




కత్తెర గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న మహదేవి

## తెలుగువారిభజగోవిందం..!!

**ముషీరాబాద్ మేజర్ న్యూస్ :**

ప్రముఖ సినీ నేపథ్య గాయని, పద్మావతి బి.వి.యన్.యల్ పాడిన భజగోవిందం శ్లోకాలు శ్రవణమనోహరంగా ఉన్నాయి. శాస్త్రీయ సంగీతంలోనూ, లలిత సంగీతం లోనూ సుశిక్షితులైన గాన అనుభవం వినపడుతోంది. శ్లోకాలు పాడేటప్పుడు ఆయా రాగ చాయలు ప్రస్ఫుటంగా తెలుస్తున్నాయి. సాధార ణంగా భజగోవింద శ్లోకాలు వినేట ప్పుడు మాతృక గాయని విదుషీమణి యం.యస్. సుబ్బులక్ష్మి గారు గుర్తుకు వస్తారు. వినే శ్రోతలు కూడా మాతృకతో పోల్చుకుంటారు. అంతటి ఘనకీర్తి కలిగిన యం.యస్.సుబ్బులక్ష్మి గారు పాడిన భజగోవిందం మళ్ళీ పాడి ఆడియో విడుదల చేయడం సాహసమే అవుతుంది. గాయని పద్మావతి తమ సంగీత అనుభవంతో చాలా సమర్ధవంతంగా, మాధుర్యంగా గానంచేశారు. యం.యస్. గాత్రంలోని గమకాలను, సంగతులను ఏదీ వదలకుండా అలవోకగా ఆలపించారు. యమన్ కళ్యాణి, బృందావన సారంగి, పంతువరాళి,భాగ్యశ్రీ, బేహాగ్, నాదనామక్రియ, కాపి, మోహన, దేశి, సింధుభైరవి రాగాలలో మనోహరంగా ఆలపించారు. ఆలాపనలో అంకితభావం, గానంలో శ్రద్ధ స్పష్టంగా తెలుస్తోంది. ఇన్ని సంవత్సరాలుగ వింటున్న యం.యస్. సుబ్బులక్ష్మి పాడిన భజగోవింద శ్లోకాలకి తెలుగు పరిమళాన్ని జోడించారు.

## 7న ఆధ్యాత్మిక వేత్త దీదీ కృష్ణకుమారి హైదరాబాద్ సందర్శన

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రపంచ మానవతావాది, ఆధ్యాత్మిక నాయకురాలు, సాధు వాస్వానీ మిషన్ గ్లోబల్ హెడ్ దీదీ కృష్ణ కుమారి ఈ నెల 7 న హైదరాబాద్ లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సాధు వాస్వానీ మిషన్, హైదరాబాద్ కొంపల్లిలోని సాధు వాస్వానీ ఇంటర్నేషనల్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో 7వ తేదీ ఆదివారం సాయంత్రం 5:30 గంటల నుండి 7:30 గంటల వరకు సికింద్రాబాద్ సిక్ విలేజ్ గల ఇంపీరియల్ గార్డెన్స్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 'మీ విధిని రూపొందించండి - మీ మార్గాన్ని ఎవరు రూపొందిస్తారు? మీరు చేస్తారు' ('డిజైన్ యువర్ డెస్టిని హు షేప్స్ యువర్ పాథ్? యు డు') అనే అంశంపై దీదీ కృష్ణ కుమారి ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమానికి ప్రవేశం ఉచితమని, ఆసక్తి కలిగిన వారు సంస్థ క్యూర్ కోడ్ ద్వారా నమోదు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సాధు వాస్వానీ మిషన్ ట్రస్టీలు డాక్టర్ హరీష్ మీర్ చందని, హీరా రూపానీ లు హైదరాబాద్ హిమాయత్ నగర్ వారి కార్యాలంలో జరిగిన విలేఖరుల సమావేశంలో తెలిపారు.ప్రతి వ్యక్తి, నేపథ్యం, పరిస్థితితో సంబంధం లేకుండా, అంతర్గత అవగాహన, ఆత్మవిశ్వాసం, క్షమ, కరుణతో కూడిన జీవనం ద్వారా వారి విధిని ఎలా పునర్ రూపకల్పన చేసుకోవాలనే అంశాలపై దీదీ కృష్ణ తన ప్రసంగంలో తెలియజేస్తారని వారు వివరించారు. ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించే ఈ కార్యక్రమంలో సభికుల ఎంపికలు, ఆలోచనలు, అంతర్గత వైఖరులు వారి జీవిత గమనాన్ని ఎలా రూపొందిస్తాయో అన్వేషించడానికి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు. సాధు, తత్వవేత్త, విద్యావేత్త సాధు టి.ఎల్.వాస్వానీ ప్రపంచవ్యాప్తంగా మిషన్ మానవతావాద, మతాంతర వ్యాప్తిని విస్తరించిన అంతర్జాతీయంగా గౌరవించబడిన ఆధ్యాత్మిక గురువు దాదా జె.పి.వాస్వానీ ల సజీవ వారసత్వాలను దీదీ కృష్ణ కుమారి ముందుకు తీసుకువెళుతున్నారని తెలియజేశారు. ఎంచుకున్నారని తెలిపారు. "సాధు వాస్వానీ మిషన్ ఆధ్యాత్మిక, నైతిక కార్యక్రమాలతో పాటు, మానవతా సేవలో విస్తృతంగా పాల్గొంటుంది. దీదీ కృష్ణ కుమారి నాయకత్వం ఆధ్యాత్మికత, ఆచరణాత్మక వ్యక్తీకరణగా సేవ, నిస్వార్థ సేవ పట్ల బలమైన ప్రాధాన్యతనిస్తుంది" అని వారు వివరించారు.

## గీతంలో అంతర్జాతీయ సదస్సు

**జంతు అధ్యయనాల నుంచి ఔషధ ఆవిష్కరణ, అనువాద పరిశోధనపై చర్చ**

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి:

భారతదేశం లోని ప్రయోగశాల జంతు శాస్త్రవేత్తల సంఘం (ఎల్‌ఏఎస్‌ఏ) సహకారంతో గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'జంతు అధ్యయనాల నుంచి ఔషధ ఆవిష్కరణ, అనువాద పరిశోధన' పేరిట అంతర్జాతీయ సదస్సును ఈనెల 19-20 తేదీలలో నిర్వహించనున్నారు. ఈ 13వ అంతర్జాతీయ ప్రీక్లినికల్ సదస్సుకు ముందురోజు, డిసెంబర్ 18న ఒక కార్యశాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్టు నిర్వాహక కార్యదర్శులు డాక్టర్ జి. సుహాసిన్, డాక్టర్ ఎం.జె. మహేష్ కుమార్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ కార్యశాలలో, ప్రీక్లినికల్ పరిశోధన నాణ్యతను పెంపొందించడాని కి, శాస్త్రీయ అధ్యయనాలలో ప్రయోగశాల జంతువుల నైతిక, మానవీయ, బాధ్యతాయుతమైన వినియోగాన్ని ప్రోత్సహించడానికి రూపొందించిన ప్రత్యేక కార్య క్రమాలు ఉంటా యన్నారు. ఎల్‌ఏఎస్‌ఏ సభ్యులు, ప్రముఖ శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు, ప్రీక్లినికల్, అనువాద పరిశోధనలో నిమగ్నమైన పరిశోధకులకు శక్తివంతమైన వేదికను అందించడం ఈ సదస్సు లక్ష్యమని తెలిపారు. ఈ సమావేశంలో వినూత్న పద్ధతుల మార్పిడిని సులభతరం చేయడంతో పాటు ఇటీవలి శాస్త్రీయ పురోగతులను వెల్లడిస్తుందన్నారు. ఔషధ ఆవిష్కరణ, అభివృద్ధికి మద్దతు ఇచ్చే కీలకమైన అంశాలను అందిస్తుందని తెలిపారు. ఈ రెండు రోజుల సదస్సు విద్యా సంస్థలు, పరిశ్రమలు, పరిశోధన సంస్థలు, నియంత్రణ సంస్థల మధ్య పరస్పర అవగాహనను పెంపొందించి, ప్రోత్సహించడమే గాక, వారి మధ్య సహకారాన్ని పెంపొందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ నిపుణులు, పరిశోధనా పండితులు, పరిశ్రమ నాయకులు అందించే కీలక ఉపన్యాసాలు, సాంకేతిక ప్రదర్శనలు, ముఖాముఖి చర్చలు, పోస్టర్ల ప్రదర్శన ఉంటాయని తెలిపారు. ముందుగా నిర్వహించే కార్యశాల, ప్రధాన సమావేశం రెండింటిలో పాల్గొనడానికి తమ పేర్లు నమోదు చేసుకునే ప్రతినిధులకు ఒకే రిజిస్ట్రేషన్ కిట్ లభిస్తుందన్నారు. ముందుగా వచ్చిన వారికి తొలి ప్రాధాన్యం కింద పరిమిత సంఖ్యలో వసతి సౌకర్యం కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ సదస్సులో మౌఖిక ప్రదర్శనలకు ఆరు, పోస్టర్ల ప్రదర్శనకు 12 అవార్డులను ఇచ్చి సత్కరిస్తామన్నారు.మరిన్ని వివరాలు, పేర్ల నమోదు కోసం %www.lasacon2025vizag.com, or www.lasaindia.com%. వెబ్ సైట్లను సందర్శించాలని సూచించారు.